
సాక్షి 24|7
కర్నూలు
మంగళవారం 1-8-2017

ఆందోళన

కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురంలో గత ఏడాది జూన్‌లో భూగర్భ జలాలు 20.39 మీటర్ల లోతులో ఉన్నాయి. ఈ ఏడాది జూన్‌లో మాత్రం 34.95 మీటర్ల అడుక్కు చేరాయి. అంటే 14.56 మీటర్ల లోపలికి వెళ్లిపోయాయి.

ఆశ్చర్యం

కౌతాళం మండలం పూర్తిగా కరువు ప్రాంతం. గత ఏడాది, ఈసారీ వర్షాలు నామమాత్రమే. అయితే..మండలంలోని ఎరిగేరి గ్రామంలో భూగర్భజలాలు పెరిగాయన్నది అధికారిక నివేదిక. ఇక్కడ గత ఏడాది జూన్‌లో 52.31 మీటర్ల అడుగున ఉన్న భూగర్భజలాలు ఈ ఏడాది ఇదే సమయానికి ఏకంగా 23.13 మీటర్లకు ఎగబాకాయి. అంటే 29.18 మీటర్ల మేర పైకి వచ్చాయి. వాస్తవంగానే పెరిగాయా లేక ఫిజోమీటర్ మాయాజాలమా అన్నది అధికారులే తేల్చాలి.



జలం పాతాళం

- తీవ్ర వర్షాభావంతో అడుగంటిన భూగర్భజలాలు
- వెయ్యి అడుగులకు పైగా బోర్లు వేసినా కన్పించని నీటిధార
- ఇప్పటికే ఎండిపోయిన 1.20 లక్షల బోర్లు
- వందలాది గ్రామాల్లో పది రోజులకోసారి తాగునీరు

కర్నూలు (అగ్రికల్చర్) :

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భజలాల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా తయారవుతోంది. మామూలుగా అయితే ఈ పాటికి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు , వాగులు, వంకలు నీటితో కళకళలాడాలి. కానీ నేడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు చెప్పుకోదగ్గ వర్షాలు కురవలేదు. పైగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇదే తరుణంలో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. గత ఏడాది జూలైలో జిల్లా మొత్తమ్మీద సగటున 10.68 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండేవి. నిన్నటికి (జూలై 31) అవి సగటున 11.33 మీటర్ల లోతుకు పడిపోయాయి.
జూన్ 31వ తేదీన

మిగతా 4 లో

‘చక్ర’ మథనం

- టీడీపీ అవమానించిందన్న శిల్పా చక్రపాణి రెడ్డి
- నేడు అనుచరులతో సమావేశం.. భవిష్యత్ కార్యాచరణ ప్రకటన
- అధికార పార్టీలో కలవరపాటు
- వైఎస్సార్‌సీపీలో చేరాలని ఆ పార్టీ నేతల ఆహ్వానం



టీడీపీ పరిస్థితి గడ్డుగా ఉన్న సమయంలో ఆ పార్టీలో తాను చేరానని, ఇప్పుడు పిల్ల వచ్చి గుడ్డును ఎక్కిరించినట్లుగా తనను అవమానాల పాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వాపోయారు. గతంలో ఉన్న పరిస్థితులకు.. తన అన్న శిల్పా మోహన్ రెడ్డి పార్టీ మారిన తర్వాత పరిస్థితులకు ఎంతో తేడా వచ్చిందన్నారు. తనను అవమానాల పాలు చేసి పార్టీ నుంచి గెంటివేసే విధంగా ప్రవర్తిస్తున్నారని మథనపడ్డారు. మండలి చైర్మన్ పదవి ఇస్తానని పేర్కొన్న పార్టీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడం బాధిస్తోందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు చేరి కష్టపడ్డ తమను.. ఇతర పార్టీ నేతలు వచ్చి చేరిన తర్వాత దూరంగా ఉంచడం బాధేసిందని తెలిపారు. తన పనులు చేయవద్దని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పార్టీ కార్యకర్తలు, నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు జరుగుతున్న అవమానాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు. తన అన్న శిల్పా మోహన్ రెడ్డి పార్టీ మారిన తర్వాత టీడీపీ కోసం తాను పనిచేస్తానని పలుమార్లు మీడియా, సోషల్ మీడియా సాక్షిగా వెల్లడించినా పార్టీ మారుతున్నట్లు వదంతులు సృష్టించారన్నారు. నంద్యాలకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు కనీసం తనకు సమాచారం అందించలేదని పేర్కొన్నారు. మంగళవారం తన అనుచరులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు శిల్పా చక్రపాణి రెడ్డి స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ హడావుడిగా ఎంపీ సీఎం రమేష్, మంత్రి కాల్వ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లను చక్రపాణి రెడ్డి వద్దకు పంపి..బుజ్జగించే ప్రయత్నం చేశారు. మరోవైపు పార్టీలో చేరాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. ఈ పరిణామాలు నంద్యాల ఉపఎన్నిక వేళ అధికార పార్టీని కలవరపాటుకు గురిచేశాయి.

-పూర్తి వివరాలు మెయిన్‌లో

విలువలకు.. వంచనకు మధ్య పోరు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి



నంద్యాలలో ప్రచారం చేస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి, చిత్రంలో రాజగోపాల్‌రెడ్డి తదితరులు

నంద్యాల వ్యవసాయం: నంద్యాల ఉప ఎన్నిక విలువలకు–వంచనకు మధ్య జరుగుతున్న పోరు అని శిల్పా మోహన్ రెడ్డి అభివర్ణించారు. పట్టణంలోని 11, 12వ వార్డుల్లోని గుర్రాలపేట, చాంద్‌బాడా, మున్సిపల్ హైస్కూల్, కురువపేట, కల్పన సెంటర్‌లో సోమవారం చేపట్టిన ఇంటింటి ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ప్రతి ఇంటా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
అలాగే మండల పరిధిలోని భీమవరం, రైతునగరం, శంకరాపురం గ్రామాల్లో

మిగతా 2 లో





హడావుడి నిర్ణయం.. ప్రజలకు శాపం

అభివృద్ధి ఎప్పడూ ప్రణాళికాబద్ధంగా సాగాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, వారికి ఉపయుక్తమైన రీతిలో చేపట్టాలి. పాలకులు ముందుచూపుతో వ్యవహరించినప్పడే ఇది సాధ్యమవుతుంది. కానీ నంద్యాలలో అలా జరగలేదు. ‘ఓటు రాజకీయం’ ప్రగతి మార్గాన్ని గాడి తప్పించింది. ఉప ఎన్నిక వేళ పాలకులు హడావుడిగా తీసుకున్న నిర్ణయాలు ప్రజల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా రోడ్ల విస్తరణ ఏమాత్రమూ ముందుచూపు లేకుండా హడావుడిగా చేపట్టడంతో బాధితులతో పాటు పట్టణ ప్రజలూ అవస్థ పడుతున్నారు. ప్రస్తుతం కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయం కావడం, కూల్చివేసిన కట్టడాల శిథిలాలను ఎక్కడపడితే అక్కడే వదిలేయడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. పాలకుల అసందర్భ, అనాలోచిత నిర్ణయంపై మండిపడుతున్నారు.

- ఫొటోలు : డి.హుస్సేన్

విలువలకు.. వంచనకు మధ్య పోరు

▶ మొదటి పేజీ తరువాయి

ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల్లాంటి పథకాలు ప్రజలను బాగా ఆకర్షిస్తున్నాయన్నారు. సీఈసీ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లిం అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన మాట్లాడుతూ టీడీపీకి ఓటమి భయం పట్టుకుందని, తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపు చూస్తున్నారని, శిల్పాను అధిక మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తఫా, కో ఆప్షన్ సభ్యుడు దేశం సుధాకర్‌రెడ్డి, తిరువీధి ప్రసాద్, తిరువీధి మణికంఠ, సోఫియా, శేఖర్, ఆకుమల్ల కరీం, జాకీర్, మహమ్మద్‌హుసేన్, నాగరాజు, విజయ్, నెరవాటి సత్యనారాయణ, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (సికింద్రాబాద్), 5వ అంతస్తు, రియర్ బ్లాక్, HMWSSB కాంపౌండ్, డి.నం.6-2-915, ఖైరతాబాద్, హైదరాబాద్-500004

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం) (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్** యొక్క అధీకృత అధికారి **13-02-2017 తేదీగల డిమాండ్ నోటీసు** జారీచేసి రుణగ్రహీత మెస్సర్స్ శ్రీవాస స్పిన్నర్స్ లిమిటెడ్ (ఇందులో ఇకమీదట కంపెనీగా రిఫర్ చేయబడును), నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నం.హెచ్-7, వోరా టవర్స్, సి-89, మధురానగర్, హైదరాబాద్. **Admn. ఆఫీస్ :** ఇం.నం.8-3-224/8/17/1, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.35, మధురానగర్, హైదరాబాద్-500038, వర్క్స్ : కాటవరం గ్రామం, అడ్డకల్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా-509382 (ఇందులో ఇకమీదట రుణగ్రహీతగా పిలువబడును.) **మరియు 1) శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి తండ్రి స్వర్గీయ సుబ్రమణ్యం,** హెచ్-7, వోరా టవర్స్, సి-89, మధురానగర్, యూసుఫ్‌గూడ రోడ్, హైదరాబాద్-500038, **2) డా. కె.వి.మురళీధర రావు, తండ్రి స్వర్గీయ సుబ్రమణ్యం,** ఇం.నం.25-164, సంజీవ్‌నగర్, నంద్యాల, కర్నూలు జిల్లా, **3) శ్రీమతి కె.సరస్వతి, భర్త శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి,** హెచ్-7, వోరా టవర్స్, సి-89, యూసుఫ్‌గూడ రోడ్, మధురానగర్, హైదరాబాద్-500038, **4) శ్రీ కె.మోహన్‌రావు, తండ్రి స్వర్గీయ సుబ్రమణ్యం,** ఇం.నం.25-164, సంజీవ్‌నగర్, నంద్యాల, కర్నూలు జిల్లా, **5) శ్రీ కె.స్వరూప్, తండ్రి శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి,** హెచ్-7, వోరా టవర్స్, సి-89, మధురానగర్, యూసుఫ్‌గూడ రోడ్, హైదరాబాద్-500038, **6) శ్రీ కె.స్రవంత్, తండ్రి శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి,** హెచ్-7, వోరా టవర్స్, సి-89, మధురానగర్, యూసుఫ్‌గూడ రోడ్, హైదరాబాద్-500038, **7) మెస్సర్స్ కె.ఎస్.ఎం.ఇన్ఫోటెక్ లిమిటెడ్ ప్రాతినిథ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి, నమోదిత కార్యాలయం :** హెచ్ నం.298, లక్ష్మీ నిలయం, లాల్‌బజార్, సికింద్రాబాద్, **8) మెస్సర్స్ విశ్వ సంతోష్ కాటన్ లిమిటెడ్ ప్రాతినిథ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి, నమోదిత కార్యాలయం :** హెచ్-7, వోరా టవర్స్, సి-89, మధురానగర్, యూసుఫ్‌గూడ రోడ్, హైదరాబాద్-500038, (ఇందులో ఇకమీదట గ్యారంటార్లుగా పిలువబడును) **A/C Nos. CC 32906044307, TL32099778091, FITL 34645261140** వారిని సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా **13-02-2017** తేదీగల డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తం **11-02-2017** నాటికి **రూ.57,80,66,844/- (యాభై ఏడు కోట్ల ఎనభై లక్షల అరవై ఆరు వేల ఎనిమిదివందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన మొత్తంపై 12-02-2017 నుండి అంగీకరించిన రేటు వంతున భవిష్యత్ వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగువాటితో తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖా పెట్టిన వ్యక్తులు సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ప్రత్యేకించి తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **29-07-2017**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌లకు/ తనఖాపెట్టిన వ్యక్తులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సంబంధించి లభ్యమగు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతకు/గ్యారంటార్‌లకు తెలియజేయడమైనది, వాటిని దిగువ విధంగా చదువుకోవలెను.

"సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకంద్వారా బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా కొటేషన్లు కోరుట లేదా ప్రజల నుండి టెండర్లు కోరుట లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అతనికి అయిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలు చెల్లించడంతో పాటు సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయి మొత్తాలను చెల్లించాలి"

i) సెక్యూర్డ్ క్రెడిటార్‌చే లీజు అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా సెక్యూర్డ్ ఆస్తులు బదిలీ చేయరాదు మరియు

ii) ఈ సబ్ సెక్షన్ క్రింద సదరు మొత్తం చెల్లించే ముందు ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఏదైనా చర్య తీసుకొనబడితే సెక్యూర్డ్ ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం అట్టి సెక్యూర్డ్ క్రెడిటార్‌చే ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు.

దిగువ తెలిపిన ఆస్తితో వ్యవహరించరాదనియూ, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా మొత్తం 06-05-2017 నాటికి **రూ.59,35,05,913/- (యాభై తొమ్మిది కోట్ల ముప్పై ఐదు లక్షల ఐదు వేల తొమ్మిది వందల పదమూడు రూపాయలు మాత్రమే)**లను పైన తెలిపిన మొత్తంపై 07-05-2017 నుండి అంగీకరించిన రేటు వంతున భవిష్యత్ వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగువాటితోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్లు/ తనఖాపెట్టిన వ్యక్తులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరణ

డాక్యుమెంట్ నం.2531/1967 తేదీ:12-06-1967 ప్రకారం నమోదైన **శ్రీ కె.వి.వి.ఎస్.ఎస్.కృష్ణమూర్తి, డా. కె.వి.మురళీధర రావు మరియు శ్రీ కె.మోహన్‌రావు** మరియు **శ్రీమతి లక్ష్మీ దేవమ్మ**కు చెందిన 06-10-1979 తేదీగల వీలునామా మరియు శ్రీ సుబ్రమణ్యంకు చెందిన 22/1979 వీలునామా ప్రకారం కర్నూలు జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ మరియు టౌన్ మరియు మండలం, సంజీవనగర్, స్ట్రీట్ నం.25లోగల 401.33 చ.మీటర్ల విస్తీర్ణంగల భూమితో ఫ్లాట్ నం.సి-31పైన జి+2 అంతస్తులు కలిగిన ఇం.నం.25-164, 25-164ఎ మరియు 25-164బి ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు : ఉత్తరం :** 60 అడుగుల వెడల్పు మెయిన్ రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నం.సి-48, **తూర్పు:** ఫ్లాట్ నం.సి-32, **పశ్చిమం:** ఫ్లాట్ నం.సి-30

తేది: 29-07-2017 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సికింద్రాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్

ఆర్డీఎస్ వద్ద పూడికతీత పనులు



పొక్లెయిన్లతో పూడికతీత పనులు చేపడుతున్న దృశ్యం

కోసిగి: మండలంలోని అగసనూరు గ్రామీపంలోని తుంగభద్ర నదిపై నిర్మించిన రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) వద్ద కర్ణాటక ప్రాంతం వైపు పూడిక తీత పనులు చేపడుతున్నారు. ఆనకట్ట వద్ద కర్ణాటక ప్రాంతం వైపు ఇసుక పూడికతీత పెరిగిపోవడంతో కర్ణాటక, తెలంగాణ సీఈలు, కర్నూలు జిల్లా సీఈ, ఎస్‌ఈలతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఆనకట్ట వద్ద స్లూయిస్‌కు సమాంతరంగా పూడికతీస్తే ఎలాంటి అభ్యంతరం ఏమి లేదని, అంతకు మించి పూడిక పనులు చేస్తే ఒప్పుకునేది లేదని కర్నూలు జిల్లా అధికారులు తేల్చి చెప్పినట్లు తెలిసింది. పనులు చేసే ప్రాంతంలో కర్ణాటక వైపు లోతట్టుగా పూడిక పనులు చేస్తే సాగునీళ్లు ఆ ప్రాంతం వైపు మళ్లే ప్రమాదం ఉంది. తద్వారా పూడిక తీత ఎక్కువగా తీయకుండా కర్నూలు జిల్లా అధికారులు పర్యవేక్షించాల్సి అవసరం ఎంతైనా ఉందని ఆనకట్ట దిగువ ప్రాంత రైతులు సోమవారం కోరారు.

ఆంధ్రా బ్యాంక్, (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

పత్తికొండ బ్రాంచ్

డి.నం. 18-1-1/3, ఆర్‌టీసీ బస్టాండ్ ప్రక్కన, మెయిన్‌రోడ్, పత్తికొండ-518380, టెలిఫోన్ నం. 08520-226010

స్వాధీనతా ప్రకటన

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (1)} (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002)లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఆంధ్రాబ్యాంక్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **10.05.2017** తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా ప్రకటనలో తెలిపిన మొత్తం **రూ.1891811.44 (పద్దెనిమిది లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల పదకొండు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా

రుణగ్రహీత/లు/ కో-అప్లికెంట్/ కో- అబ్లిగెంట్‌లు : (1) సుగాలి జయరాముడు, తండ్రి ఎస్.లక్ష్మీనాయక్, ఫ్లాట్ నం. 340, ఇం.నం.15-30-5D, టీచర్స్ కాలనీ, పత్తికొండ పోస్ట్ మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.-518380, **2) ఎ.సుగాలి జయరాముడు,** SG టీచర్, MPP స్కూల్, JM తాండ గ్రామం, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా, ఆం.ప్ర., **3) శ్రీమతి సుగాలి సావిత్రి,** భర్త సుగాలి జయరాముడు, ఫ్లాట్ నం. 340, ఇం.నం.15-30-5D, టీచర్స్ కాలనీ, పత్తికొండ పోస్ట్ మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.-518380, **4) ఎస్. రంగస్వామి,** SG అసిస్టెంట్, MPUP స్కూల్, చక్రాల గ్రామం, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా, ఆం.ప్ర. వారిని కోరారు. రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సదరు 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **26 జూలై, 2017న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమై నది. సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లో ప్రొవిజన్లను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. సదరు ఆస్తులతో వ్యవహరించరాదనియూ సదరు ఆస్తులతో జరిపే ఏ వ్యవహారములైనా రుణగ్రహీత(లు) నుండి బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ కొరకు ఆంధ్రాబ్యాంక్ వారి హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరణ

కర్నూలు జిల్లాలోని పత్తికొండ మండలం, పత్తికొండ 20వ బ్లాక్ పరిధులలోపల పత్తికొండ సబ్ జిల్లాలోని S.No.167లో 122.22 చ.గ.ల విస్తీర్ణం, ఫ్లాట్ నం. 340 వద్ద గల శ్రీ సుగాలి జయరాముడు (ఆస్తి యజమాని)కి చెందిన భూమి మరియు నివాస భవనం కలిగిన ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నం.342, పశ్చిమం: ఫ్లాట్ నం.338, ఉత్తరం: పి.శ్రీనివాసులు గుప్తా స్థలం, దక్షిణం: 20 అ॥ రస్తా.

తేది : 26-07-2017 AGM/ చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
ప్రదేశం: పత్తికొండ ఆంధ్రా బ్యాంక్

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

నంద్యాల బ్రాంచ్,

హెచ్.నెం.25/156, నంద్యాల, కర్నూలు జిల్లా-518501.
ఫోన్: 08514 247727 / 9491355041
Nandyal.AndhraPradesh@bankofindia.co.in

సెక్యూరిటైజేషన్ చట్టం నెం. 54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

ఇ-వేలం తేది: 08-09-2017, బిడ్స్‌ను ఆన్‌లైన్‌లో వేయుటకు చివరి తేది. 07-09-2017 సా. 4 గం.ల లోపు

సదరు చట్టం యొక్క సెక్షన్ **13(2)** ప్రకారం **తేది.04-07-2016**న జారీచేసిన నోటీసు ననుసరించి క్రింది స్థిరాస్తిని సదరు చట్టము **సెక్షన్ 13(4)** ప్రకారం క్రింద అధీకృత అధికారి **తేది.14-09-2016**న స్వాధీనం పొందియుండిరి. ఋణగ్రహీత నుండి ఎటువంటి స్పందన లేనందున బ్యాంకు యొక్క అధీకృత అధికారి ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడే"** మరియు **"ఎలా ఉన్నది అలా పద్ధతి" పై ఇ-వేలం ద్వారా అమ్ముటకు నిర్ణయించడమైనది.** సదరు వేలం అమ్మకం ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ యొక్క సర్వీస్ ప్రొవైడర్ **M/s E-Procurement Technologies Limited, ఇ-వేలం పోర్టల్:https://boi.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా క్రింది పేర్కొన్న తేదీ, సమయంలో జరుగుని ఇందుమూలంగా ప్రకటన. ఆసక్తిగల బిడ్డర్లు ఇ- మెయిల్ చిరునామా, పాన్ కార్డు కలిగియుండవలెను. ఆన్‌లైన్ శిక్షణ మరియు ఇ-వేలంలో పాల్గొనేందుకు సర్వీస్ ప్రొవైడర్ **M/s E-Procurement Technologies Limited,** Ahmadabad, Helpline No. 079-40230825/826/827/800/816 to 824, ఇ-మెయిల్:**ap@auctiontiger.net and support@auctiontiger.net or Contact Person : Mr.Ravikumar Chukka, (Vizag) Mobile : +91 8008617666,** ఇ-మెయిల్: ravi@auctiontiger.net వారిని సంప్రదించగలరు. ఇ.ఎం.డి. సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నంద్యాల బ్రాంచ్, కర్నూలు జిల్లా అకౌంట్** నెం. **565910110006342,** IFSC Code: **BKID0005659** కు చెల్లించి, బిడ్స్ కాపీలు, పాన్‌కార్డ్ కాపీ, యుటిఆర్ నెం. తెలియజేస్తూ దిగువ తెలిపిన అధీకృత అధికారికి **తేది. 07-09-2017, సా॥ 4.00 గంటలలోపు అందేటట్లు పంపవలెను.**

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ అగ్రత ఎడ్యుకేషనల్ & డెవలప్‌మెంట్ సొసైటీ, తరుపున ప్రెసిడెంట్ శ్రీ చిలుకల శ్రీనివాసులు, శారదా జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, డోర్ నెం. 6-03, గోసపాడు గ్రామం, మండలం, కర్నూలు-518674. మెంబర్లు: (1) చిలుకల శ్రీనివాసులు, తండ్రి: చిలుకల లింగన్న, (2) చిలుకల మాధవి, భర్త: చిలుకల శ్రీనివాసులు, (3) చిలుకల రవి కుమార్, తండ్రి: చిలుకల లింగన్న, (4) చిలుకల లింగమూర్తి, తండ్రి: చిలుకల లింగన్న, (5) నల్లబోతుల వెంకటేశ్వరులు, తండ్రి: నల్లబోతుల వెంకటయ్య, (6) బత్తుల మాధవి, భర్త: బి.సుబ్బారాయుడు, (7) బత్తుల సుబ్బారాయుడు, తాలూకా: సుబ్బయ్య

మొత్తం బకాయి: రూ. 1,49,71,150.82/- మరియు తేది. 01.07.2016 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు.

ఆస్తి వివరములు	రిజర్వు ధర : (రూ)	ఈ వేలం తేదీ మరియు సమయం
కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సిరివెల్ల సబ్ డిస్ట్రిక్ట్, గోసపాడు గ్రామంలో భూమి మరియు అందలి షెడ్స్, భవనం వగైరాలు. **ఐటెం.1:** సర్వే నెం. 33ఎ, ఎ.1.00 సెంట్లు, **హద్దులు: తూర్పు:** రాస్తా, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** సాదెచిన్న లింగన్న గారి భూమి, **దక్షిణం:** ఆవుల పెద్ద రామయ్య గారి భూమి. **ఐటెం.2:** సర్వే నెం. 32ఎ, ఎ. 0.49 సెంట్లు. **హద్దులు: తూర్పు:** రాస్తా, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కూరాకుల వెంకటన్న గారి భూమి, **దక్షిణం:** దరాఖాస్తుదారుని భూమి (ఐటెం. నెం.1). **మొత్తం విస్తీర్ణం: ఎ. 1.49 సెంట్లు.**	రూ. 1,42,16,000/- ఇ.ఎం.డి: రూ.14,21,600/- బిడ్ పెంపుదల: రూ.1,00,000/-	08-09-2017, ఉ॥ 11 గం.ల నుండి మ॥ 12 గం॥ల వరకు (ప్రతి 3ని॥ వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి వివరములు	**రిజర్వు ధర : (రూ)**	**ఈ వేలం తేదీ మరియు సమయం**
కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సిరివెల్ల మండలం, చెన్నూరు గ్రామ పంచాయితీలో గల భూమి వివరములు. సర్వే నెం. 273లో **ఎ. 2.00 సెంట్లు, హద్దులు: తూర్పు:** మట్టనాగరి సుబ్బారాయుడు గారి భూమి, **పడమర:** చిలకల శ్రీనివాసులు మరియు చిలకల మాధవి గారి భూమి, **ఉత్తరం:** ఎన్ హెచ్ మోహన్ రెడ్డి గారి భూమి, **దక్షిణం:** ఎన్ హెచ్ వెంకట లక్ష్మమ్మ గారి భూమి.	రూ. 26,97,000/- ఇ.ఎం.డి: 2,69,700/- బిడ్ పెంపుదల: రూ.10,000/-	08-09-2017, మ॥ 12 గం.ల నుండి మ॥ 1 గం॥ల వరకు (ప్రతి 3ని॥ వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి వివరములు	**రిజర్వు ధర : (రూ)**	**ఈ వేలం తేదీ మరియు సమయం**
కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సిరివెల్ల మండలం, చెన్నూరు గ్రామ పంచాయితీలో గల భూమి వివరములు. సర్వే నెం. 273లో ఎ. 0.60 సెంట్లు, సర్వే నెం. 274/1లో ఎ.1.65 సెంట్లు, **మొత్తం ఎ.2.25 సెంట్లు, హద్దులు:** (రెండు సర్వే నెం.లకు కామన్ హద్దులు) **తూర్పు:** చిలకల చినమ్మ గారి భూమి; **పడమర:** చావ మల్లేశ్వర రెడ్డి మరియు ఇతరుల భూమి; **ఉత్తరం:** ఎన్ హెచ్ మోహన్ రెడ్డి గారి భూమి; **దక్షిణం:** ఎన్ హెచ్ వెంకట లక్ష్మమ్మ గారి భూమి.	రూ. 30,35,000/- ఇ.ఎం.డి: రూ.3,03,500/- బిడ్ పెంపుదల: రూ.10,000/-	08-09-2017, మ॥ 1 గం.ల నుండి మ॥ 2 గం॥ల వరకు (ప్రతి 3ని॥ వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి వివరములు	**రిజర్వు ధర : (రూ)**	**ఈ వేలం తేదీ మరియు సమయం**
కర్నూలు జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సిరివెల్ల మండలం, చెన్నూరు గ్రామ పంచాయితీలో గల భూమి వివరములు. సర్వే నెం. 273లో ఎ. 2.54 సెంట్లు, సర్వే నెం. 274/1లో ఎ. 1.72 సెంట్లు, సర్వే నెం. 274/2లో ఎ. 0.02 సెంట్లు. **మొత్తం: ఎ.4.28 సెంట్లు. హద్దులు** (అన్ని సర్వే నెం.లకు కామన్ హద్దులు): **తూర్పు:** మట్టనాగరి సుబ్బారాయుడు గారి భూమి, **పడమర:** చావ మల్లేశ్వర్ రెడ్డి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** ధరఖాస్తుదారు భూమి, **దక్షిణం:** దీబగుంటల్ చెన్నూరు రాస్తా.	రూ. 57,72,000/- ఇ.ఎం.డి: రూ.5,77,200/- బిడ్ పెంపుదల: రూ.30,000/-	08-09-2017, మ॥ 2 గం.ల నుండి మ॥ 3 గం॥ల వరకు (ప్రతి 3ని॥ వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆసక్తిగల బిడ్డర్లు స్థిరాస్తి తనిఖీ కొరకు, వేలం నియమనిబంధనలు మరియు ఇతర వివరముల కొరకు వెబ్‌సైట్ **https://boi.auctiontiger.net**ను సందర్శించండి లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియా నంద్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీ కె.పవన్‌కుమార్ గారిని సెల్: **9491355041** నందు, అధీకృత అధికారి శ్రీ యస్. పిచ్చయ్యరత్నం గారిని సెల్: **9443784693** నందు సంప్రదించండి.

తేది: 01-08-2017, ప్రదేశం: నంద్యాల సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఓటుతో బాబుకు బుద్ధి చెబుదాం

నంద్యాల విద్య:

ఓటుతో టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడికి బుద్ధి చెప్పాలని కమ లాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మోసపూరిత వాగ్దానాలతో చంద్ర బాబు అధికారంలోకి వచ్చారని, ఆయన మాటలు ఎవరూ నమ్మేస్థితిలో లేర న్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి డ్వాక్రా మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండు

• కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి


మాట్లాడుతున్న కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

కున్న చరిత్ర చంద్రబాబుదేనన్నారు. తప్పుడు మాటలు, మోసపూరిత వాగ్దా నాలు చెప్పే వారికి ముస్లిం దేశాల్లో బహి రంగంగా శిక్షలు వేస్తారని, మనది ప్రజాస్వామ్య దేశమని, చంద్రబాబు లాంటి మోసపూరిత వ్యక్తికి ప్రజలే ఓట్లతో బుద్ధిచెప్పాలన్నారు. నంద్యాల ఉపఎన్నిక వైపు రాష్ట్రం మొత్తం చూస్తోందని, ఓటర్లందరూ ఏకతాటిపై నిలిచి.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిని గెలిపించి.. ప్రభంజనం సృష్టించాలన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రహ్లాదరెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల ఉపఎన్నిక ప్రభుత్వానికి చెంప పెట్టు కావాలన్నారు. శిల్పామోహన్‌రెడ్డి గెలుపును పార్టీ అధినేత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి కానుకగా ఇద్దామన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. 3వ తేదీన నంద్యాల ఎస్పీజీ గ్రౌండ్‌లో నిర్వ హించనున్న భారీ బహిరంగ సభకు కార్యకర్తలు, అభిమానులు భారీగా తర లి రావాలని పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్ధం శివరాం, గోస్పాడు నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అశో క్‌రెడ్డి, భాస్కరరెడ్డి, గోస్పాడు మండల నాయకులు సుబ్రమణ్యం, సుబ్బరాయుడు, రత్నం, మోహన్‌రావు, రాజు, రమేష్, మౌలాలి, సురేష్, పుల్లయ్య, నాగరాజు, పెద్దరాజు, మురళీ, రాజేష్, గాంధీ, మహిళా నాయకురాలు కృష్ణవేణి, జయమ్మ, సుశీలమ్మ, హిమబిందు, జయలక్ష్మి, సుంకమ్మ, కార్యకర్త లు పాల్గొన్నారు.


ఎమ్మార్పీఎస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీలో చేరిక..

గోస్పాడు మండల పరిధిలోని 12 గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం స్థానిక వైఎస్సా ర్‌సీపీ కార్యాలయంలో పార్టీలోకి చేరారు. మాజీ జెడ్పీ టీసీ సభ్యుడు ప్రహ్లాదరెడ్డి ఆధ్వర్యంలో, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి సమక్షంలో వీరు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దెల జయరాం, గద్దెల కృష్ణారావు, మోహన్‌రావు, సుబ్బరాయుడు, రాజు, రత్నంతో పాటు 450మంది కార్యకర్తలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

పెద్దాస్పత్రిలో చిన్నపిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు


వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): చిన్న పిల్లలకు వచ్చే గుండె జబ్బులకు శస్త్రచికిత్సలను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యులు ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం కార్డియోథొరాసిక్ విభాగంలో హెచ్‌వోడీ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి వివరించారు. ఇప్పటి వరకు ఈ విభాగంలో పెద్దలకు వచ్చే గుండెజబ్బులకు మాత్రమే గుండె శస్త్రచికిత్సలు నిర్వహించేవారన్నారు. ప్రస్తుతం చిన్నపిల్లలకు కూడా ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా ఐజ ప్రాంతానికి చెందిన ఇమ్రాన్(7)కు, కర్నూలు జిల్లా బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామానికి చెందిన అరుణితేజ(9 నెలలు)కు జన్మత గుండెలో రంధ్రం పడిందన్నారు. వీరికి గత రెండురోజుల్లో శస్త్రచికిత్స చేసి రంధ్రాలు పూడ్చివేశామన్నారు. ఇలాంటి ఆపరేషన్లకు ఇకపై హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదని, ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా కర్నూలు పెద్దాస్పత్రిలో చేస్తామన్నారు. ఆసుపత్రిలోఒక్కరోజు పాపకు సైతం వెంటిలేటర్ పెట్టే సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శశికళ

కర్నూలు(అర్బన్): వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా నంద్యాలకు చెందిన డాక్టర్ శశికళను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులకు పార్టీ పదవులను అప్పగించినట్లు కార్యాలయం లేఖను విడుదల చేసింది. పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా జగన్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్.కైలాస్‌నాథ్, రామచంద్రుడును నియమించారు. జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా కె.రామసుబ్బయ్య, జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులుగా దేవరాయల్, సి.రవికుమార్ నియమించారు.

నేటి నుంచి బయోమెట్రిక్ అమలు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆగస్టు 1వ తేదీ నుంచి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. జూలై నెలలో బయోమెట్రిక్ హాజరును ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఆగస్టులో నుంచి దీనిని వంద శాతం అమలు చేస్తున్నారు. జిల్లాలో 3,073 మంది డ్రాయింగ్ అండ్ డిస్బర్స్‌మెంటు ఆఫీసర్లు (డీడీఓ) ఉన్నారు. ఆగస్టు నెల జీతాల బిల్లులతో పాటు విధిగా బయోమెట్రిక్ హాజరు పట్టీలు కూడా డీడీఓలు ట్రెజరీలకు పంపాల్సి ఉంది. బయోమెట్రిక్ హాజరు జాబితా ఉంటేనే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తారు. బయోమెట్రిక్ రిపోర్టులను పట్టించుకోకుండా జీతాల బిల్లులు పంపితే సంబంధిత డీడీఓలపై చర్యలు ఉంటాయని జిల్లా ట్రెజరీ ఉప సంచాలకులు పార్వతి తెలిపారు.

2న భూమా బ్రహ్మానంద రెడ్డి నామినేషన్

సాక్షి బృందం: నంద్యాల ఉపఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానంద రెడ్డి ఈనెల 2వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆగస్టు 2వ తేదీన ఉదయం 9గంటలకు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి 11 గంటలకు నామినేషన్‌ను దాఖలు చేస్తామని చెప్పారు. అనంతరం ఆళ్లగడ్డలోని భూమా ఘాట్ వద్ద నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజా సమస్యలపై 'సాక్షి'లో వచ్చిన వరుస కథనాలకు మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి స్పందించారు. అధికార పార్టీ అభివృద్ధి చేస్తుంటే మీడియా రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకురాలు మసాల పద్మజ, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ సత్యనారాయణ, మెడికల్ కళాశాల విద్యార్థినులు

• జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(హాస్పిటల్): ర్యాగింగ్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ సూచించారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజి వద్ద ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఇది కళాశాల నుంచి కలెక్టరేట్, జనరల్ హాస్పిటల్ మీదుగా తిరిగి కళాశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. ర్యాగింగ్ చేసే వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులు విలువైన జీవితాన్ని కోల్పోవద్దని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్ రామప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేశామన్నారు. ర్యాగింగ్ రహిత కళాశాలగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఆయా విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

శిల్పా ఇంటి వద్ద తమ్ముళ్ల ఓవరాక్షన్

నంద్యాల: వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఇంటి వద్ద..టీడీపీ కార్యకర్తలు ఓవరాక్షన్ చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి సోమవారం రాత్రి ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నారు. ఈ ప్రచారంలో టీడీపీ కార్యకర్తలు.. శిల్పా ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన తోరణాలను తెంచడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సమయంలో టీడీపీ కార్యకర్తలు మద్యం సేవించి


శిల్పా ఇంటి వద్ద గుమిగూడిన ఇరువర్గాల నాయకులు

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఈ దశలో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సంయమనం పాటించడంతో సమస్య సద్దుమణిగింది. అక్కడ సమావేశం లేకపోయినా కావాలనే శిల్పా ఇంటి వద్ద మంత్రులు ఆగారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. అయినప్పటికీ తాము సంయమనం పాటించామన్నారు.

నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్


ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(హాస్పిటల్): పల్స్ పోలియో తరహాలో ఎంఆర్(మీజిల్స్,రుబెల్లా) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆయన ర్యాలీ ప్రారంభించారు. ఇది కలెక్టరేట్ నుంచి శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వరకు కొనసాగింది. అనంతరం మధ్యాహ్నం జిల్లా అధికారులతో సమావేశం, సాయంతరం మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాకు వచ్చిన వ్యాక్సిన్, మెటీరియల్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, రెసిడెన్సియల్ స్కూళ్లలో వ్యాక్సిన్ వేస్తారన్నారు. అనంతరం బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వ్యాక్సిన్ వేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వై. నరసింహులు, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ దేవసాగర్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రామకృష్ణ, డీఐవో డాక్టర్ వెంకటరమణ, పీవోడీటీ డాక్టర్ సరస్వతీదేవి, జేబీఆర్ కో ఆర్డినేటర్ హేమలత, డీఈవో తెహరాసుల్తానా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్య భంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు


జలం.. పాతాళం

భూగర్భజలాల పరిస్థితి ఇదీ..

మండలం	గ్రామం	2016 జూన్ (మీటర్లలో)	2017 జూన్ (మీటర్లలో)	పడిపోయిన నీటి మట్టం (మీటర్లలో)
ఆళ్లగడ్డ	అహోబిలం	19.51	21.32	1.82
బనగానపల్లి	పాతపాడు	20.06	25.74	5.68
బేతంచెర్ల	సిమెంటునగర్	18.98	28.27	9.29
డోన్	మల్కాపురం	36.03	37.68	1.35
డోన్	కొచ్చెర్వు	43.03	48.24	5.21
గోనెగండ్ల	బి.అగ్రహారం	17.35	24.12	6.77
కోడుమూరు	ఎర్రదొడ్డి	22.03	22.95	0.91
కొలిమిగుండ్ల	అబ్దుల్లాపురం	20.39	34.95	14.46
కొసిగి	వందగల్లు	39.27	40.48	1.22
మిడుతూరు	మిడుతూరు	25.24	38.77	13.53
పాణ్యం	కౌలూరు	18.61	21.53	2.92
ప్యాపిలి	పీఆర్‌పల్లి	49.31	49.68	0.37
రుద్రవరం	ఆలమూరు	32.11	39.47	7.36
ఉయ్యలవాడ	పుచ్చకాయలపల్లి	17.17	24.12	6.95

ఎండుతున్న పండ్ల తోటలు

జిల్లాలో పండ్ల తోటలు 20వేల హెక్టార్లలో ఉన్నాయి. డోన్, వెల్దుర్తి, తుగ్గలి, కృష్ణగిరి, మద్దికెర, బేతంచెర్ల, కల్లూరు తదితర మండలాల్లో భూగర్భ జలాలు పడిపోవడం వల్ల మామిడి, సపోట, నిమ్మ, చీనీ, జామ, అరటి తదితర పండ్లతోటలు ఎండిపోతున్నాయి.



డోన్ మండలం సీసంగుంతల గ్రామానికి చెందిన అనంతయ్య ఆచారికి 20 ఎకరాల భూమి ఉంది. ఇందులో కొన్నేళ్ల క్రితమే మామిడి సాగు చేశాడు. మూడేళ్లలో వరుసగా ఏడు బోర్లు వేయించాడు. ఇందుకు దాదాపు రూ.7 లక్షల ఖర్చయ్యింది. గరిష్టంగా వెయ్యి అడుగుల లోతుకు బోర్లు వేసినప్పటికీ పాతాళ గంగమ్మ మాత్రం పైకి రాలేదు. దీంతో మామిడి చెట్లు ఎండిపోయాయి. ఇటీవల 20 ఎకరాల్లోని మామిడి చెట్లనూ నరికేశాడు. చెట్లు ఎండిపోవడంతో రూ.15 లక్షలు, బోర్లు వేయడం వల్ల మరో రూ.7 లక్షలు నష్టపోయాడు. ఒక్క అనంతయ్య ఆచారి మాత్రమే కాదు.. జిల్లాలో ఇటువంటి రైతులు వేల సంఖ్యలో ఉన్నారు. భూగర్భజలాలు రోజురోజుకూ అడుగంటిపోతుండడంతో బోర్లన్నీ బావురుమంటున్నాయి. రైతులు భగీరథ యత్నం చేస్తున్నా.. పాతాళ గంగమ్మ మాత్రం పైకి రావడం లేదు.

▶ మొదటి పేజీ తరువాయి

10.76 మీటర్ల లోతులో ఉన్న భూగర్భజలాలు సరిగ్గా నెల రోజులకే 11.33 మీటర్లకు పడిపోవడం గమనార్హం. అంటే 0.57 మీటర్ల మేర లోపలికి గంగమ్మ వెళ్లిపోయింది. జిల్లా వ్యాప్తంగా 1,31,090 బోరు బావులు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 80 శాతం బోర్లు మరుగున పడ్డాయి. బావులు, బోర్ల కింద సాగు చేసిన వివిధ పంటలు, పండ్ల తోటలు ఎండి పోతున్నాయి.

ఏదీ జల సంరక్షణ?

భూగర్భజలాల పెంపుదల పేరుతో రెండేళ్లుగా ఫాంపాండ్స్ తవ్వకాలు, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు తదితర పనులను చేపడుతున్నారు. నీరు–చెట్టు కింద పూడికతీత పనులు కూడా చేపడుతున్నా... భూగర్భ జలాలు మాత్రం పెరగడం లేదు. జూన్ సాధారణ వర్షపాతం 77.2 మి,మీ ఉండగా, 109.2 మి.మీ నమోదైంది. సాధారణం కంటే ఎక్కువే నమోదు అయినప్పటికీ కొన్ని మండలాలకే పరిమితమైంది. చాలా మండలాల్లో లోటు వర్షపాతం ఏర్పడింది. జూలై సాధారణ వర్షపాతం 117.2 మి.మీ ఉండగా.. 63.5 మి.మీ మాత్రమే నమోదైంది. అంటే 46 శాతం లోటు ఏర్పడింది. 48 మండలాల్లో లోటు వర్షపాతం ఏర్పడడంతో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి.

నీటి సమస్యతో ఉక్కిరిబిక్కిరి....

సాధారణంగా ఈ సమయంలో నీటి సమస్య ఉండదు. ప్రతి రోజూ కాకున్నా కనీసం మూడు రోజులకోసారైనా నీటి సరఫరా జరిగేది. కానీ వందలాది గ్రామాల్లో కన్నీటి కష్టాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రం వెల్దుర్తిలో 12 రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జూన్ నుంచి ఇంతవరకు ఒక్క భారీ వర్షం కూడా పడలేదు. భూగర్భజలాలు దారుణంగా పడిపోవడం, చెరువులు, కుంటలన్నీ వెలవెలబోతుండడంతో తాగునీటికి కటకట ఏర్పడింది. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న దాఖలాలూ లేవు.

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	చంద్రశేఖర్
14	జనరల్ సర్జరీ	మోహన్‌లాల్‌నాయక్
34,35	స్త్రీ వ్యాధులు (గైనిక్)	ఇందిర
17	చిన్నపిల్లల వ్యాధులు (పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్ (ఎముకల వ్యాధులు)	శ్రీనివాసులు
25	చర్మవ్యాధులు, సుఖవ్యాధులు	ఐసీ.రెడ్డి
31	దంత చికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	ఎండోక్రైనాలజి (థైరాయిడ్, షుగర్)	పి.శ్రీనివాసులు
11.	కార్డియాలజి (గుండె జబ్బులు)	పి.చంద్రశేఖర్
24.	పీడియాట్రిక్ సర్జరీ (చిన్నపిల్లల శస్త్రచికిత్సలు)	వీరాస్వామి
26.	యురాలజి (మూత్రాశయ వ్యాధులు)	సీతారామయ్య

ఉరుకుంద ఈరన్న స్వామి సమాచారం



కౌతాళం: వేకువజామున 3.30 అభిషేకం
3.30.నుంచి 3.45 వరకు మహామంగళహారతి
4.00నుంచి భక్తులకు దర్శనం
రాత్రి8.00 గంటలకు మహామంగళహారతి

శాశ్వత పూజలు:
బృందావన అభిషేకం–రూ1000
అష్టోత్తర శతనామార్చన– రూ500
ప్రాకారోత్సవ సేవ–రూ2500
ఆకుపూజ– రూ1000

ఆర్జిత సేవా టికెట్లు:
వివాహకట్టడి–రూ500
కళ్యాణవస్త్రం పూజ–రూ50
అష్టోత్తరము–రూ50
అభిషేకం–రూ250
ప్రాకారోత్సవ సేవ– రూ 400
ప్రత్యేక దర్శనం– రూ 10
శీఘ్ర దర్శనం –రూ 25
అతి శీఘ్ర దర్శనం –రూ100
మహామంగళహారతి –రూ50
తలనీలాలు– రూ10
నైవేద్యం – రూ 5
గండ దీపం– రూ25
ద్విచక్ర వాహన పూజ– 25
భారీ వాహన పూజ–రూ50

రూములు బుకింగ్ కోసం వీరేష్ సెల్ 9441336349
ఈవో మల్లికార్జునప్రసాద్ 9491000738
పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప 9553109333
ప్రదాన అర్చకుడు ఈరప్పస్వామి 9440553870
ఉపప్రదానఅర్చకుడు మహదేవస్వామి 9441336308

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

[illegible]

గరిష్టం కనిష్టం
37.2°/26.0°
35.1/25.7

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2

బుల్లితెర

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య




స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099

ఆక్రమణలకు అడ్డేది?

- యథేచ్ఛగా సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, ఫుట్‌పాత్‌ల కబ్జా
- ఇష్టారాజ్యంగా అనుమతులు
- ఆక్రమణల ఫీజు వసూళ్లలో సైతం అంతులేని నిర్లక్ష్యం
- ఇదీ టౌన్‌ప్లానింగ్ పనితీరు

నిర్మాణాలు ఏవైనా మునిసిపల్ నిబంధనల ప్రకారం కట్టాలి. ప్రజలకు, వాహనాదారులకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు. అయితే, ఇందుకు విరుద్ధంగా కర్నూలు నగరంలో రద్దీ, వాణిజ్య ప్రాంతాల్లో రోడ్డు, ఫుట్‌పాత్, మురుగుకాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డుకట్ట వేయాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు చోద్యం చూస్తున్నారు. కనీసం వారి నుంచి వసూలు చేయాల్సిన ఆక్రమణల ఫీజు విషయంలోనూ అదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. - కర్నూలు (టౌన్)



అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ వద్ద మురుగు కాల్వకు ఆనుకొని వాణిజ్య షాపులు నిర్మిస్తున్న దృశ్యం



ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ర్యాంప్ నిర్మించిన ఓ వాణిజ్య షాపు

నగరంలోని స్థానిక అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ చాలా రద్దీ ప్రాంతం. పార్కింగ్‌కు స్థలం లేక రోడ్ల మీద వాహనాలు నిలిపి వేస్తుంటారు. ఇక్కడ ఏవైనా నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలంటే ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. అయితే మునిసిపల్ అధికారులు ఆవేమీ పట్టిం చుకోకుండా అనుమతులు ఇస్తున్నారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ సమీపంలోని అయ్యప్ప స్వామి గుడికి ఎదురుగా ఓ ఇంటి నిర్మాణాన్ని మారుస్తూ ముందుభాగంలో వాణిజ్య షాపులు నిర్మిస్తున్నారు. మురుగు కాల్వకు మూడు అడుగులు వదలకపోగా దానిపైనే నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక ఆర్ ఎస్ రోడ్డు సర్కిల్ వద్ద ఇటీవలే మొదటి ఆంతస్తులో ఓ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. వాణిజ్య స్థలం కావడంతో పార్కింగ్ సౌకర్యం లేదు. రోడ్డు మీదే వావాహనాలు నిలిపివేయాలి. మొదటి ఆంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్‌కు వెళ్లేందుకు ఫుట్ పాత్‌ను ఆక్రమించి మెట్లు వేశారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణానికి మున్సిపల్ ఆధికారులు అనుమతి ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. నగరంలోని పలు ముఖ్య ప్రాంతాల్లో కూడా ఇదే విధంగా నిర్మాణాలు జరగుతున్నాయి.

ఆక్రమణల ఫీజు వసూళ్లపై అలసత్వం

చుట్టపక్కల వారికి, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటే కొంత మేర ప్రభుత్వ స్థలం (ఫుట్‌పాత్, కాలువలు)పై కట్టుకోవచ్చు. ఇది తప్పనిసరి అవసరం అయితేనే నిర్మాణం చేపట్టాలి. దీన్ని సాకుగా చూపి చాలా మంది కట్టడాలు చేపట్టారు. అయితే, వారంతా ఆక్రమణల ఫీజు కింద పట్టణ ప్రణాళిక విభాగానికి యేటా రుసుం చెల్లించాల్సి ఉంటుంది. 2012–13వ సంవత్సరం నుంచి చాలా మంది చెల్లించడం లేదు. వసూళ్లపై దృష్టిసారించాల్సిన పట్టణ ప్రణాళిక అధికారులు సైతం పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2012 నుంచి 2017వరకు ఆక్రమణల ఫీజు వసూళ్ల తీరు ఇలా ఉంది

సంవత్సరం	లక్ష్యం (రూ.లక్షల్లో)	వసూలు చేసింది (రూ.లక్షల్లో)
2012–13	4.48	2.15
2013–14	7.58	4.50
2014– 15	10.59	9.75
2015– 16	12.85	8.41
2016–17	15.15	11.41
2017–18	14.49	82 వేలు (ఇప్పటి వరకు)

ఆక్రమణల ఫీజు రూపంలో రావాల్సిన మొత్తం రూ. 65.14 లక్షలు కాగా వచ్చింది రూ.37.02 లక్షలు మాత్రమే

ఆక్రమణలపై ఫిర్యాదులు వాస్తవమే

ఆక్రమణలపై అనేక చోట్ల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. సీసీ రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించిన వారిని గుర్తించే పనిలో ఉన్నాం. వారందరికీ నోటీసులు ఇస్తాం. ఇక ఆక్రమణల ఫీజు విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాం. వసూళ్ల లో కొంత ఇబ్బందులు ఉన్నాయి. సిబ్బంది లేకపోవడం ఒక కారణం. వంద శాతం వసూళ్లు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – *శాస్త్రి షణ్ముం, అడిషనల్ సిటీ ప్లానర్ , పట్టణ ప్రణాళిక విభాగం*

జి. పుల్లయ్య కళాశాల విద్యార్థినికి అరుదైన గౌరవం



సుమను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు(అర్బన్): అఖిల భారత స్థాయిలో జూలై 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన వక్తృత్వ పోటీ (మాస్టర్ ఆరేటర్ ఛాంపియన్)లో స్థానిక జి. పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ద్వితీయ బీటెక్ (ఎలక్ట్రానిక్స్) విద్యార్థిని ఎస్. సుమ ప్రతిభ కనబరిచారు. 90 మందితో ఆ విద్యార్థిని పోటీపడి సెమీ ఫైనల్‌కు చేరుకుందని కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్ తెలిపారు. తుది పోరు ఆగస్టు 13వ తేదీన హైదరాబాద్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో జరుగుతుందన్నారు. సెమీ ఫైనల్‌కు చేరిన సుమను సోమవారం కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సి. శ్రీనివాసరావు, డీన్‌లు డా.ఎస్. ప్రేమ్‌కుమార్, డా.యం. గిరిధర్‌కుమార్, ప్రథమ బీటెక్ శాఖాధిపతి జి. శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులతో విజయ్‌కుమార్, శోభన్‌బాబు

కర్నూలు (టౌన్): విశాఖపట్టణంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించారు. రెండు బంగారు, రెండు వెండి, మూడు కాంస్య పతకాలు సాధించారు. ఈనేపథ్యంలో జశ్వంత్, నాగ గురప్ప, ఫిరోజ్, ప్రకాశ్‌సింగ్, రాజేశ్వరి, అలీం, సంతోష్‌కుమార్, భువన్ అనే క్రీడాకారులను స్థానిక స్టేడియంలో సోమవారం పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ సంఘం సభ్యులు విజయ్‌కుమార్, జిల్లా తైక్వాండో కార్యదర్శి జి.శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా నరసింహస్వామికి పూజలు

కర్నూలు(న్యూసిటీ): బాలాజీ నగర్‌లోని అహోబిలం మఠం పరిధిలో ఉన్న లక్ష్మీ నరసింహస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి సమేత నరసింహస్వామికి వేదపండితుల వేద మంత్రాల మధ్య అభిషేకం జరిపి, పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. స్వామికి అష్టోత్తర శతనామావళి మంత్రాలను పఠించారు. పలువురు భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు

కర్నూలు (రాజ్‌విహార్): నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు ఇన్‌చార్జ్ డీఈ తిరుపతి రావు, ఏడీఈ–1 ప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల అభివృద్ధి పనుల కారణంగా ఆర్ఎస్ రోడ్డు, ఎస్‌వీ కాంప్లెక్స్, గిప్సమ్ కాలనీ, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఎన్ ఆర్ పేట, సంకల్ బాగ్ తదితర ప్రాంతాల్లో ఉదయం 7:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తామన్నారు.

ఉచిత ఇంటర్ విద్యకు 86 మంది ఎంపిక

– 2న సర్టిఫికెట్ల పరిశీలన

కర్నూలు(అర్బన్): 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ విద్యను ఉచితంగా అందించేందుకు రెండవ జాబితాలో 86 మందిని ఎంపిక చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యు. ప్రసాదరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆటోమేటిక్ పద్ధతి ద్వారా ఏపీఈ ఈ పాస్ వెబ్‌సైట్ ద్వారా ఎస్సీ 45, ఎస్టీ 06, బీసీ 25, ఈబీసీ 03, మైనారిటీ 07 మంది విద్యార్థినీ, విద్యార్థులను 10వ తరగతిలో వచ్చిన మెరిట్ ప్రకారం ఎంపిక చేసి వారి మొబైల్ నెంబర్లకు 31వ తేదీన మెసేజ్‌లు పంపించామన్నారు. మెసేజ్‌లు అందిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని ఈ నెల 2వ తేదీన ఉదయం 10.30 గంటలకు రాజ్‌విహార్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌కు చేరుకోవాలని కోరారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థులకు ఆయా కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు ప్రొసీడింగ్స్ అందిస్తామని డీడీ తెలిపారు.

నేడు స్పెషలిస్ట్ టీచర్లకు బదిలీల కౌన్సెలింగ్

కర్నూలు(అర్బన్): జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ‘ స్పెషలిస్ట్ టీచర్స్ ’(డ్రాయింగ్ మాస్టర్స్, క్రాఫ్ట్, వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్, మ్యూజిక్ తత్సమాన ఉపాధ్యాయులు)కు ఈ నెల 1వ తేదీన ఉదయం 11 గంటలకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి తాహెరా సుల్తానా సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈవిభాగానికి చెందిన ఉపాధ్యాయులో ఎవరైతే 8 సం।। సర్వీసు పూర్తై, హేతుబద్ధీకరణ కాబడిన వారు సర్వీసు పుస్తకంతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని డీఈఓ కోరారు.

ఎస్సీ కార్పొరేషన్‌ను రద్దు చేస్తే ఊరుకోం

– ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సుబ్బరాయుడు



నూతన కమిటీ సభ్యులతో సుబ్బరాయుడు

కర్నూలు సీక్యాంప్: ఎస్సీ కార్పొరేషన్‌ను రద్దు చేసి డీఆర్‌డీఏలో విలీనం చేస్తే ఉద్యమిస్తామని ఎస్సీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతున్నారని మండిపడ్డారు. అనంతరం ఎస్సీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాళ్ల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. నగర అధ్యక్షురాలుగా పూల జాస్మిన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇందిరాదేవి, ప్రధాన కార్యదర్శిగా శాంతమ్మ, ట్రెజరర్‌గా సునీత ఉపాధ్యక్షురాళ్లుగా శోభారాణి, స్వర్ణలత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాళ్లు అనసూయ, శాంతమ్మ పాల్గొన్నారు.

సెట్కూరు సీఈఓగా సి.సుధాకర్‌రెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్): సెట్కూరు ముఖ్య నిర్వహణాధికారిగా రెవెన్యూ శాఖకు చెందిన డిప్యూటీ కలెక్టర్ సి.సుధాకర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ పరిపాలన విభాగం పలువురు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది. ఇందులో భాగంగా మూడేళ్లుగా ఖాళీగా ఉన్న సెట్కూరు సీఈఓ పోస్టులో సుధాకర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం జీఓ ఆర్‌టీ నెంబరు 1684 జారీ చేసింది. ప్రస్తుతం మైనార్టీ సంక్షేమ అధికారి షేక్ మస్తాన్‌వలీ 28 నెలలుగా పూర్తి అదనపు బాధ్యతలతో పనిచేస్తున్నారు.

ఉరుకుందలో మరుగుదొడ్లు నిర్మించాలి

కర్నూలు (న్యూసిటీ): కౌతాళం మండలంలోని ఉరుకుంద నరసింహా స్వామి దేవాలయం వద్ద మరుగుదొడ్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎస్. రంగస్వామి అన్నారు. శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో అక్కడ తక్షణమే మరుగుదొడ్లు నిర్మించాలని దేవాదాయ ధర్మాదాయశాఖ ఉప–కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులు ఎన్. తిరుమలరెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ... నరసింహస్వామికి ఏటా లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించటంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కర్నూలు(టౌన్): దూపాడు–ఉలిందకొండ మధ్యన 254/4–5 కిలోమీటర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి చనిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కర్నూలు తాలూకా పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ నాగలక్ష్మి ఘటన స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉండి, నల్లటి టీ షర్టు ధరించి ఉన్నాడు. బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, దానిపై డర్టీ జేఎస్ఎస్ అనే అక్షరాలు ఉన్నట్లు తెలిపారు. తెలిసిన వారు సెల్ నంబర్ 90329 72922కు సమాచారం ఇవ్వాలని కోరారు.


ఆదోనిలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించిన ఇందిరానగర్ వాసులు


ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించిన గోనెగండ్ల వాసులు

మద్యం వద్దంటూ పోరుబాట

- కల్లూరులో దుకాణంపై దాడి
- ఫర్నీచర్ దహనం
- ఆదోనిలో దళితుల ఆందోళన
- కర్నూలులో గోనెగండ్ల వాసుల ధర్నా



కల్లూరు వక్కెర వాగు వద్ద మద్యం దుకాణాలను తొలగించాలంటూ మహిళల ర్యాలీ


మద్యం దుకాణ షట్టర్లను పగలగొడుతున్న మహిళలు

కల్లూరు/ఆదోని టౌన్/ గోనెగండ్ల/ కర్నూలు న్యూసిటీ

జనావాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దంటూ జిల్లాలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం కల్లూరు వక్కెర వాగు సమీపంలోని ఓ మద్యం దుకాణంపై అఖిలపక్ష నాయకులు, మహిళలు దాడి చేశారు. అందులోని ఫర్నీచర్‌ను దహనం చేశారు. ప్రజా జీవనానికి ఆటంకంగా మారిన రెండు మద్యం దుకాణాలను తొలగించాలని నినాదాలు చేశారు. ముందుగా స్థానిక ఇందిరమ్మ విగ్రహం నుంచి మద్యం దుకాణాల వరకు వందలాది మంది మహిళలు, పురుషులు ర్యాలీ నిర్వహించారు. దుకాణాల వద్దకు చేరుకున్న తరువాత మహిళలు ఆవేశంతో తలుపులు పగులగొట్టి మద్యాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేశారు. రాళ్లతో తలుపులను, గ్రిల్స్‌లపై దాడి చేశారు. దుకాణం పక్కలో సిట్టింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫర్నీచర్‌ను రోడ్డుపైకి విసిరేసి కాల్చివేశారు. అనంతరం జరిగిన పరిమాణాలతో కొంత మంది అఖిల పక్ష నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. వీరశైవ లింగాయతి సమితి నాయకులు చంద్రశేఖరప్ప, కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మీదేవమ్మ, ఐద్వా నాయకురాలు ధనలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు గోవిందు, వీరన్న, ఎలనాగన్న, సూర్యనారాయణ, శ్రీనివాసులు, క్రిష్టఫర్, బిదురుకోట శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయింపు

ఆదోని పట్టణంలోని దళితవాడ ఇందిరానగర్‌లో నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు పోరుబాట పట్టారు. రోడ్డెక్కి నిరసన గళం వినిపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. దళితవాడ ఇందిరానగర్‌లో మూడు మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని..దళితులంటే చులకనైపోయారంటూ మహిళలు మండి పడ్డారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డుపై ఆందోళన చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని అక్కడే రోడ్డుపై బైఠాయించి దాదాపు అరగంట పాటు ధర్నా చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనచోదకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్సైజ్ సీఐ సైదుల్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. నివాసాల మధ్య బార్ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సుజ్ఞానమ్మ, వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ చలపతి, సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, నర్సింహులు, జగన్నాథ్, మహిళలు మారెమ్మ, కోరారు. మద్యం దుకాణాలు ఇళ్ల మధ్య ఉండడంతో ప్రతిరోజూ గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

జనావాసాల వద్ద వైన్‌షాపు వద్దంటూ కర్నూలులోని ఎక్సైజ్ కార్యాలయాన్ని గోనగండ్ల వాసులు ముట్టడించారు. గోనెగండ్లలో ఆదివారం వీరు రాస్తారోకో చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. దీంతో సోమవారం... కర్నూలు కలెక్టరేట్‌కు చేరుకొని అక్కడ ధర్నా చేశారు. అనంతరం ఎక్సైజ్ కార్యాలయానికి ర్యాలీ వెళ్లి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భఃగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. నిర్మలమ్మ మాట్లాడుతూ.. తాగటానికి మంచినీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, మద్యం దుకాణాలను మాత్రం వీధివీధినా ఏర్పాటు చేస్తోందన్నారు. ఎక్సైజ్‌శాఖ సూపరెంటెండ్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ..గోనెగండ్లలోని మద్యం దుకాణాన్ని తొలగించి వేరే ప్రాంతాంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆ ందోళన విరమించారు. గోనెగండ్ల గ్రామస్తులు మహబూబ్‌వలీ, రహిమాన్, ఖాజవుసేన్, ఎంపీపీ నసీరుద్దీన్, మాజీ సర్పంచ్‌లు రహంతుల్లా, రంగముని, అసాన్‌వలీ, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నష్టం కలిగిస్తే ఉద్యమం

- ప్రభుత్వ దురాలోచనను సహించం
- ముఖ్యమంత్రి, మంత్రులు కూడా 50 ఏళ్లకే ఇంటికి వెళ్లాలి
- జిల్లా ఎన్‌జీఓ నేతల ధ్వజం


మాట్లాడుతున్న జిల్లా ఎన్‌జీఓ నేత వెంగళరెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్): సంస్కరణల పేరుతో ఉద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నిస్తే ఉద్యమం తప్పదని జిల్లా నాన్ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళరెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగులకు మూడు విడతల డీఏ, 10 నెలల పీఆర్‌సీ అరియర్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. దీన్ని విస్మరించి సంస్కరణల పేరుతో ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే సహించమన్నారు. సోమవారం అసోషియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదవీ కాలన్ని 60 ఏళ్లకు పెంచాలని అడగక పోయినా పెంచి నేడు 50 ఏళ్లకే ఇంటికి పంపే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతుండటం దారుణమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సి ఉండగా కుంటి సాకులతో తప్పించుకోవాలని చూస్తోందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా 50 ఏళ్లకే ఇంటికి వెళ్లే విధంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకు, కేంద్రం ఒత్తిళ్లకు లొంగి ఉద్యోగులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా బయోమెట్రిక్, ఈ–ఆఫీసు విధానాలను అమలు చేయడం తగదని తెలిపారు. అనంతరం అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ముత్తు సుందరం మృతికి సంతాపం ప్రకటించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జవహర్‌లాల్‌తో పాటు నగర అధ్యక్షుడు లక్ష్మన్న, జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, ఖరీముల్లా, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో మహారాష్ట్ర మంత్రి


స్వామివార్ల జ్ఞాపికను మహారాష్ట్ర మంత్రికి అందజేస్తున్న ఈఓ భరత్‌గుప్త

శ్రీశైలం: శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సోమవారం మహారాష్ట్ర మంత్రి ఎన్.సుధీర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ప్రధాన రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈఓ భరత్‌గుప్త వారికి స్వాగతం పలికారు. స్వామివార్లకు రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలను వారు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేయగా, దేవస్థానం ఈఓ స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు

మల్లన్న ను దర్శించుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే:

శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామి వార్లను ఉదయగిరి ఎమ్మెల్యే రామారావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రదానాలయం గోపురం వద్ద అధికారులు ఆలయమర్యాదలతో ఆహ్వానం పలికారు. వారు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

పెద్దాస్పత్రిపై ఏసీబీ కన్ను!

• అవుట్‌సోర్సింగ్ నియామకాలపై ఆరా

కర్నూలు(హాస్పిటల్):

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలపై ఏసీబీ కన్నుపడింది. ఆస్పత్రిలో వరుసగా జరుగుతున్న సంఘటనలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఏసీబీ అధికారులు ఆసుపత్రికి రావడం చర్చనీయాంశమైంది. ఇటీవల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె.వీరాస్వామి, ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వై. శ్రీనివాసులుపై ప్రభుత్వం వేటు వేసిన విషయం విదితమే. అనంతరం సోమవారం ఏసీబీ అధికారులు ఆసుపత్రి కార్యాలయానికి రావడంతో ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఆస్పత్రిలో అవుట్‌సోర్సింగ్ నియామకాలపై ఏసీబీ ఎస్ఐ భూషణం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ మేరకు వివరాలు కావాలని ఆస్పత్రి ఏడీ షానవాజ్‌ను కోరగా అందుకు సంబంధించిన క్లర్క్ బదిలీ అయ్యాడని, ఆ వివరాలన్నీ ఆయన వద్దే ఉన్నాయని చెప్పినట్లు సమాచారం. కాగా సదరు క్లర్క్ బదిలీ అయి రెండు నెలలైనా ఆయన వద్ద గతంలో ఉండే వివరాలు ఎవరైనా అడిగితే అధికారులు ఇదే విధమైన సమాధానాలు చెప్పడం విమర్శలకు తావిస్తోంది. సదరు క్లర్క్ స్థానంలో మరో ఉద్యోగి వచ్చినా ఇప్పటి వరకు బాధ్యతలు, ఫైళ్లు అప్పజెప్పలేదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.



సూపరింటెండెంట్‌తో భేటీ!

ఇదే సమయంలో ఏసీబీ అధికారులు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ వద్దకు వెళ్లి కార్డియాలజీ విభాగంలో ఉన్న పరికరాలు, వాటిని ఎప్పుడు కొనుగోలు చేశారన్న వివరాలపై ఆరా తీసినట్లు సమాచారం. అలాగే కర్నూలు హార్ట్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఎవరిదని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే దానికి తన భార్య డాక్టర్ రాధిక మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని, ఆమె ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, పూర్తి సమయంలో అక్కడే ఉంటున్నారని డాక్టర్ చంద్రశేఖర్ చెప్పినట్లు సమాచారం. తాను అక్కడ కేవలం కన్సల్టెంట్‌గా మాత్రమే కొనసాగుతున్నానని ఏసీబీ అధికారులకు వెల్లడించినట్లు తెలుస్తోంది.

హెచ్‌ఎంకు దేహశుద్ధి

కోడుమూరు : దేవనకొండలో పనిచేస్తున్న ఓ ప్రధానోపాధ్యాయుడిని కొందరు వ్యక్తులు సోమవారం స్థానిక కొత్తబస్టాండ్‌లో చితకబాదారు. వివరాలిలా ఉన్నాయి..ఓ మహిళా కండెక్టర్ సెల్‌ఫోన్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపిస్తూ వేధించేవాడు. ఈ విషయాన్ని సదరు కండెక్టర్ కుటుంబ సభ్యులకు తెలియజేసింది. వారంతా కాపుకాసి కొత్తబస్టాండ్‌లో ప్రజలంతా చూస్తుండగానే చావబాదారు. ప్రధానోపాధ్యాయుడు దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా తమకు సంబంధం లేదని, కోడుమూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలంటూ పోలీసులు సూచించినట్లు తెలిసింది. అయితే చివరకు ప్రధానోపాధ్యాయుడు, దాడి చేసిన వారు స్టేషన్ బయటే రాజీ కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దేవనకొండలో ఓ ఉపాధ్యాయురాలితో సదరు ప్రధానోపాధ్యాయుడు సహ జీవనం సాగిస్తున్న విషయం వివాదస్పదమైంది. దీనిపై డీఈఓ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపారు. మరోవైపు ప్రధానోపాధ్యాయుడి ప్రవర్తన సరిగా లేదని సహచర ఉపాధ్యాయులు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

కారు ఢీ .. వ్యక్తి దుర్మరణం

ఓర్వకల్లు : బైకుపై రోడ్డు దాటుతున్న ఓ మనిషిని కారు రూపంలో మృత్యువు కబళించిన సంఘటన సోమవారం హుశేనాపురం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకోంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన చేట్ల హనుమన్న కుమారుడు చేట్ల జయన్న(53) సొంత ట్రాక్టర్ ద్వారా బండలు, రాళ్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో ఒప్పందం చేసుకున్న ఓ వ్యక్తికి హుశేనాపురంలో రాళ్లు వదిలేందుకు తన ట్రాక్టారు వెనుకాలనే జయన్న బైక్‌పై హుశేనాపురానికి బయలుదేరాడు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఇంటికి తిరిగి వచ్చే సమయంలో రోడ్డు దాటుతుండగా నంద్యాల వైపు నుంచి అతి వేగంతో వచ్చిన ఏపీ 21బీఎం2620 నంబరు గల కారు బైక్‌ను బలంగా ఢీ కోంది. దీంతో జయన్న ఒక్కసారిగా రెండు మీటర్ల ఎత్తు ఎగిసిపడగా బైక్‌ను 50 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రబాబునాయుడు, ఏఎస్ఐ రామిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తులు పరారుకావడంతో సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. మరో రెండురోజుల్లో మృతుడి తల్లికి దినకర్మ చేయాల్సి ఉండగా అంతలోనే ఈ ఘోరం జరగడంతో అ కుటుంబంలో విషాదం అలుముకుంది. మృతుడికి భార్య శ్యామలమ్మతో పాటు, కుమారుడు శోభన్‌బాబు, కూతురు ఉమాదేవి ఉన్నారు.



బైక్‌ను ఢీ కొన్న కారు (ఇన్‌సెట్) జయన్న మృతదేహం

పొలంలో దౌర్జన్యంగా బోరు వేశాడు..

• ప్రజాదర్బార్‌లో ఎస్పీకి బాధితుల ఫిర్యాదు

కర్నూలు (టౌన్): రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి తమ పొలంలో దౌర్జన్యంగా బోరు వేసి తమను కొట్టి గాయపరిచాడని, తమకు న్యాయం చేయాలంటూ డోన్ మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి, వరలక్ష్మీ దంపతులు విన్నవించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టి ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు నేరుగా తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. పలువురు 94407 95567 సెల్‌కు ఫోన్ చేసి ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేశారు.



ఎస్పీకి సమస్య వివరిస్తున్న ధర్మవరం రైతు వెంకటసుబ్బారెడ్డి, వరలక్ష్మీ దంపతులు

ఫిర్యాదుల్లో కొన్ని..

- తన కుమార్తెను అదనపు కట్నం తీసుకురావాలని అల్లుడు వేధిస్తున్నాడని, తమకు న్యాయం చేయాలని ప్యాపిలి మండలం కల్చట్ల గ్రామానికి చెందిన బాధితురాలి తండ్రి గొల్ల కృష్ణ విన్నవించారు.
- తన భర్త కొద్దిరోజుల క్రితం మృతి చెందాడని, ఆయన పేరు మీద ఉన్న ఆస్తిని తమ మామ ఇద్దరు బిడ్డలపై రాసిచ్చాడని బండి ఆత్మకూరుకు చెందిన ఉప్పరి శారద ఫిర్యాదు చేశారు. తన కూతురుకు ఎలాంటి జీవనాధారం లేకుండా అన్యాయం చేశారని ఆమె వాపోయారు.
- పెద్దతుంబళం మండలం కొడికొట్లలోని సర్వే నంబర్ 41లో ఉన్న తమ పొలంలో నరసింహులు, ఆయన కుమారుడు దౌర్జన్యంగా పంట వేసుకుని మమ్మల్ని తీవ్రంగా కొట్టారని ఆదోని ఆవనిపేటకు చెందిన బి.సరోజమ్మ అనే మహిళ ఫిర్యాదు చేసింది. తమకు ప్రాణరక్షణ కల్పించాలని విన్నవించింది.

ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎస్పీలకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ షేక్షావలి పాల్గొన్నారు.

పులిదాడిలో కణితి మృతి

మహానంది : పులిపంజాకు కణితి మృతి చెందిన సంఘటన ఆదివారం నల్లమలలోని బసవాపురం పరిసరాల్లో చోటు చేసుకుంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. అటవీశాఖ అధికారుల సమాచారం మేరకు.. బసవాపురం చెరువు సమీపంలో కణితిపై పులి దాడి చేసింది. ఈ ఘటనలో కణితి మెడ భాగంపై తీవ్ర గాయం కావడంతో కోలుకోలేక మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎఫ్ఆర్ఓ టీవైఎన్ గౌడు, ఎఫ్ఎస్ఓ లక్ష్మయ్య ఆధ్వర్యంలో మహానంది సమీపంలోని శ్రీ వెంకటేశ్వర పశుపరిశోధనా స్థానం వైద్యులను తీసుకుని వెళ్లి కణితి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కాల్చివేశారు.



మృతి చెందిన కణితి

బైర్లూటీ రేంజ్‌లో..

ఆత్మకూరురూరల్ : ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని బైర్లూటీ రేంజ్ పీఏపురం బీట్‌లో నందుల ఈరన్న బయలు ప్రాంతంలో సోమవారం ఉదయం ఆవుల మందపై పెద్దపులి దాడి చేసింది. దీంతో ఓ గోవు మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి..వెలుగోడుకు చెందిన జనార్దన్ అనే వ్యక్తికి చెందిన సేంద్రియ వ్యవసాయ ఫారానికి చెందిన ఆవులు ముష్టపల్లె నుంచి రోజు అడవికి మేతకు వెళ్లేవి. ఈ ఆవుల మందపై పులి ఒక్కసారిగా దాడి చేసింది. ఆవు గొంతుపై లోతైన గాయాలు కావడంతో ఆవులమంద యజమాని జనార్దన్ స్థానిక పశువైద్యశాలలో గోవుకు చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది.

ప్రతి నెలా సివిల్ రైట్స్ డే

కర్నూలు (టౌన్): జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫారసుమేరకు జీఓ 128 ప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీని నిరోధించేందుకు మండల స్థాయిలో ప్రతి నెలా 30న సివిల్ రైట్స్ డే నిర్వహించనున్నారు. ఈమేరకు జిల్లా ఎస్పీ గోపీనాథ్ జట్టి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సివిల్ రైట్స్ డేలో తహసీల్దార్, ఎంపీడీఓ, సోషల్ వెల్ఫేర్, దేవాదాయశాఖ అధికారులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

మహానందిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మహానంది: మహానందిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. సుమారు 60 ఏళ్ల వయ సు కలిగిన వ్యక్తి కొంత కాలంగా మహానందిలో యా చిస్తూ, ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగించేవాడు. దేవస్థానంలోని సుపథ మండపంలో అనారోగ్యంతో కన్నుమూశాడు. మృతి చెందిన వ్యక్తి నీలం రంగు టీషర్టుతో పాటు ఎరుపురంగు స్వెటర్, జీన్స్ పాంటు ధరించాడు. విషయం తెలుసుకున్న మహానంది ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఆలయ ఉద్యోగులు స్వామిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి అంత్యక్రియలు నిర్వహించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పత్తికొండ టౌన్: పట్టణంలో సోమవారం కాలువ కృష్ణ(35) అనే యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. స్థానిక కుమ్మరివీధిలో నివాసం ఉంటున్న లోకప్ప కుమారుడు కాలువ కృష్ణ ఏపీఆర్ బాలుర గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున కృష్ణ భార్య నీలిమతో గొడవపడినట్లు సమాచారం. ఈ సమయంలో వారి ఇంట్లో నుంచి పెద్ద ఎత్తున కేకలు వినపడటంతో చుట్టుపక్కల వారు వెళ్లి తలుపు తట్టగా వాకిలి తెరవలేదు. తెలవారిన తర్వాత వెళ్లి చూడగా కృష్ణ చనిపోయి ఉన్నాడు. భార్యను కాలనీవాసులు అడుగగా తన భర్త కడుపునొప్పితో చనిపోయాడని చెప్పింది. అనుమానించిన కాలనీవాసులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ బి.మధుసూదన్‌రావు, సిబ్బంది మృతుడి ఇంటి వద్దకు వచ్చి విచారించారు. కృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కృష్ణ(ఫైల్


రాంగ్‌రూట్ ప్రయాణికులకు రెండు రోజుల జైలు

కల్లూరు : రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా(రాంగ్‌రూట్) ప్రయాణించిన 8 మంది వాహనదారులకు కర్నూలు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బాలకోటేశ్వరరావు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పుచెప్పారు. ఉలిందకొండ ఎస్ఐ వెంకటేశ్వరరావు వివరాల మేరకు.. సోమవారం ఉదయం రాగమయూరి, తడకనపల్లె క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. రాగమయూరి వద్ద ఇద్దరు, తడకనపల్లె వద్ద 6 మంది ట్రాక్టర్లు, ద్విచక్ర, ఆటో తదితర వాహనాలతో రాంగ్‌రూట్‌లో ప్రయాణించారు. అనంతరం వారిని(తిరుమలరావు, వి మోహన్, ఓబులేసు, జి శ్రీనివాసులు, జి హరికృష్ణ, తెలుగు మౌలాలి, కె లింగన్న, నాగరాజు) కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ పైవిధంగా తీర్పు చెప్పారు. నిందితులను పోలీసులు జైలుకు తరలించారు.

ఆయన రిటైర్డ్ టీచరు. వయస్సు 86 ఏళ్లు. కృష్ణా.. రామా అంటూ ఇంట్లో కాలక్షేపానికి పరిమితం కాలేదు. మనిషిన్నాక కాసింత క్రీడాపోషణ ఉండాలనుకున్నాడేమో.. లేటు వయస్సులో క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారు. రోజురోజుకు వయస్సు పెరుగుతున్న కొద్ది ఆయనలో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభా మెరుగైంది. ఓ రోజు ఆదోని క్రీడా మైదానంలో పరుగు ప్రారంభించాడు. ఇక ఆగలేదు. ఎన్నో పతకాలు అందుకుంటూ చైనా వరకు చేరాడు. ఏదో సరదాగా మొదలుపెట్టిన శిక్షణ అతడిని ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ వరకు తీసుకెళ్లింది. పరుగు పందెం అంటే మరో బోల్ట్‌గా మారుతాడు. లాంగ్ జంప్‌లో తిరుగులేదు. ట్రిపుల్ జంప్ అన్నా వృద్ధుడనే విషయం గుర్తుకు రాదు. ఇలా మూడు క్రీడా అంశాల్లో సత్తా చాటుతూ ఎన్నో పతకాలను కైవసం చేసుకుంటున్నాడు. పదేళ్లలో 40కి పైకా పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారుడు గేడకల్లు గోవిందరెడ్డి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

- ఆదోని

- 86 ఏళ్ల వయసులోనూ ఉరకలేస్తున్న ఉత్సాహం
- వెటరన్స్ క్రీడల్లో రాణిస్తున్న గోవిందరెడ్డి
- ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఎంపిక
- దేశం నుంచి ఎంపికైన 15 మందిలో ఈయనొకరు





చైనా వరకు పరిగెత్తాడు!

ఆదోని పట్టణంలోని ఎస్కేడి కాలనీలో నివాసం ఉన్న గడేకల్లు గోవిందరెడ్డి నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయుడు చిక్కుల లెక్కలను కూడా ఆయన ఇట్టే అర్థం అయ్యేటట్లు పిలల్లకు చెబుతారనే మంచి పేరు ఉంది. ఆయన సేవలను గుర్తించిన విద్యాశాఖ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేసి గౌరవించింది. 1989లో ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఓ వైపు ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న కోళ్ల ఫారం నిర్వహణ బాధ్యతలు కూడా చూసేవారు. రిటైర్ట్ అయిన తరువాత దాదాపు 20 ఏళ్ల పాటు ఆయన కోళ్ల ఫారం నిర్వహణకే పరిమితమయ్యారు. తన మిత్రులు, రిటైర్ట్ ఉద్యోగులైన విరుపాక్షరెడ్డి, పాండురంగారెడ్డితో కలిసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మైదానంలో వాకింగ్ చేసే వారు. తన మిత్రులు వివిధ స్థాయిలో జరిగే వెటరన్స్ క్రీడా పోటీల్లో పాల్గొని పలు పతకాలు చేజిక్కించుకున్నారు. ఎంతో మంది మంది ప్రశంసలు అందుకున్నారు. వారి స్ఫూర్తితో తనకు ఆసక్తి ఉన్న లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, రన్నింగ్ అంశాల్లో ప్రాక్టీసు ప్రారంభించారు. 2006లో గుంటూరులో జరిగిన క్రీడా పోటీలో వెండి పతకం సాధించడంతో ఆయనలో ఆత్మ విశ్వాసం మరింత పెరిగింది. అప్పటి నుంచి ఆయన ఏ పోటీలోను వెన్ను చూపలేదు. ఇప్పటి వరకు 25 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 5 రజిత పతకాలు ఆయన ఖాతాలో చేరాయి.


ఫిజికల్ డైరెక్టర్ ఖాసీంతో..

ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ మీట్‌కు ఎంపిక

వచ్చే నెల (సెప్టెంబర్) 24వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ చైనాలోని రుగావో నగరంలో ఏషియన్ మాస్టర్ అథ్లెట్స్ మీట్ నిర్వహిస్తోంది. ఈ మీట్‌కు 86–90 ఏళ్ల గ్రూపు నుంచి భారతదేశం నుంచి 15 మంది ఎంపిక కాగా ఇందులో గోవిందరెడ్డి ఒకరు. తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి వెటరన్స్ అథ్లెట్స్ పోటీల్లో గోవిందరెడ్డి లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, రన్నింగ్ రేస్‌లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచారు. ప్రతిభను పరిగణలోకి తీసుకున్న జాతీయ మాస్టర్స్ అథ్లెట్స్ ఆసోసియేషన్ గోవిందరెడ్డిని ఏసియన్ అథ్లెట్స్ పోటీలకు ఎంపిక చేశారు.

ఫిట్‌నెస్ ప్రాక్టీసు కొనసాగింపు




ఏసియన్ అథ్లెట్స్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రపంచ మాస్టర్స్ అథ్లెట్స్ మీట్‌కు అర్హత సాధించాలనే లక్ష్యంతో గోవిందరెడ్డి తన ఫిట్‌నెస్ ప్రాక్టీసును కొనసాగిస్తున్నారు. స్థానిక చిన్మయ విద్యాలయం మైదానంలో రన్నింగ్ రేసు, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌తో పాటు దేహదారుఢ్యం కోసం జిమ్‌కు కూడా వెళ్లి ప్రాక్టీసు చేస్తున్నారు. ఆదోని మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ ఆర్గనైజర్, చిన్మయ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఖాసీం నేతృత్వంలో ఆయన శిక్షణ కొనసాగిస్తున్నారు.

బయోడేటా

పేరు:	గడేకల్లు గోవిందరెడ్డి
తల్లిదండ్రులు:	శాంతమ్మ, నారాయణరెడ్డి
భార్య:	రుద్రమ్మ
సంతానం:	ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు
వయస్సు:	86 సంవత్సరాలు
వృత్తి:	రిటైర్ట్ టీచరు, కోళ్ల ఫారం నిర్వహణ
క్రీడా నైపుణ్యం:	రన్నింగ్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్
సాధించిన విజయాలు:	బెస్ట్ టీచర్ అవార్డు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో 25 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 5 రజత పతకాలు
లక్ష్యం:	ప్రపంచ మాస్టర్స్ అథ్లెట్స్‌లో విజయం

ఏషియన్ స్థాయిలో విజయం సాధిస్తా



ఏషియన్ స్థాయి క్రీడా పోటీలోను దేశం తరుపున విజయ పతాకం ఎగురు వేస్తాను. ఈ పోటీలకు ఆసియా ఖండంలోని అన్ని దేశాల వెటరన్ క్రీడాకారులు పాల్గొంటారు. నాకు అసక్తి ఉన్న మూడు పోటీలలోను విజయ సాధిస్తానన్న విశ్వాసం ఉంది. నా కోచ్ ఖాసీం కూడా పూర్తి సహకారం అందిస్తున్నారు. క్రీడల్లో పాల్గొంటుండటంతో ఇంత వరకు నేను ఆసుపత్రి ముఖం చూడలేదు.

– గోవిందరెడ్డి

వెటరన్స్‌ను ప్రోత్సహించాలి



గోవిందరెడ్డి ఏషియన్ స్థాయి పోటీలకు హాజరు కావాలంటే దాదాపు రూ.లక్ష వరకు ఖర్చు వస్తోంది. స్థానిక మాస్టర్స్ అథ్లెట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు రాచోటి సుధాకర్, సభ్యులు మిర్యాల బద్రినాథ్‌తో పాటు మరి కొందరు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇటీవల టీజీ వెంకటేష్ గోవిందరెడ్డిని సన్మానించి ఖర్చులకు రూ.20వేలు విరాళంగా ఇచ్చారు.

– ఖాసీం, ఆదోని మాస్టర్స్ అథ్లెట్స్ ఆసోసియేషన్ ఆర్గనైజర్

భక్తజన సంద్రమైన ఉరుకుంద


ఎటు చూసినా భక్తులే..


నైవేద్యాలు తయారీలో..


ఎల్లెల్సీలో పుణ్యస్నానాలు

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండో సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఇసుకేస్తే రాలనంత సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తమ ఇలవేల్పును దర్శించుకుని, నైవేద్యం సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. రెండు లక్షల మంది దాకా రావడంతో ఆలయాన్ని ఆదివారం రాత్రి నుంచి మూయకుండా నిరంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో అరగంట దర్శన విరామం ఇచ్చారు. ఉరుకుందకు వచ్చే నాలుగు మార్గాలూ భక్తులతో కిలోమీటర్ వరకు నిండిపోయాయి. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు చెన్నబసప్ప, ఈఓ మల్లికార్జున ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. **– కౌతాళం**

రిజిస్ట్రేషన్ భ...

- జిల్లాలో భూములు, స్థలాల విలువ పెంపు
- 10 నుంచి 25 శాతం పెంచిన ప్రభుత్వం
- నేటి నుంచి అమలు
- చివరి రోజు కళకళలాడిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు


కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ

కర్నూలు (టౌన్): కర్నూలు నగరపాలక సంస్థలో రెండు అంతస్తుల భవనాన్ని కొనుగోలు చేయాలంటే చదరపు అడుగుకు రూ. 890 ప్రస్తుతం చెల్లిస్తున్నారు. అయితే ఆగస్టు 1వ తేదీ (మంగళవారం) నుంచి రూ. 980 ప్రకారం చెల్లించాల్సిందే. ప్రభుత్వం భూములు, స్థలాల విలువలను భారీగా పెంచడమే ఇందుకు కారణం. పట్టణాలు, పంచాయతీల్లో 10 నుంచి 25 శాతం విలువలను పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తరు... లు జారీ చేసింది. పెరిగిన మార్కెట్ ధరలు ఆగస... 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. భూమ... లు, స్థలాలు, భవనాల మార్కెట్ విలువలు పెరగడ... తో రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరగనున్నాయి. నగ... పాలక సంస్థ, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల... వేర్వేరుగా చదరపు అడుగులలో మార్కెట్ విలువల... చెల్లించాల్సి ఉంటుంది. భూములను రిజిస్ట్రేష... చేయించుకోవాలంటే 5 శాతం స్టాంప్ డ్యూటీ, 1.5... శాతం రిజిస్ట్రేషన్ ఫీజు, 1 శాతం బదిలీ ఫీ... చెల్లించాల్సి ఉంటుంది. దీంతో కొనుగోలుదారుల...

ఎత్తిపోతలు.. ఎండమావులే!

- ఎత్తిపోతల పథకాలు నిరుపయోగం
- మరమ్మతులకు నిధుల్లేవు
- నిర్వహణపై చేతులెత్తేసిన కమిటీలు
- రైతుల ఆశలపై నీళ్లు
- వెక్కిరిస్తున్న బీళ్లు



బీడు, మెట్ట భూముల సస్యశ్యామలం కోసం ఎంతో వ్యయంతో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు నీటిని ఎత్తిపోయలేక పోతున్నాయి. మొరాయిస్తున్న మోటార్లు, పైపు లైన్ లీకేజీలు, విద్యుత్ కోతలు, కొరవడిన అధికారుల పర్యవేక్షణతో ఎత్తిపోతల లక్ష్యం నీరుగారుతోంది. దీనికి తోడు ఆగస్టు నెల ప్రారంభవుతున్నా తుంగభద్రనదిలో నీటి ప్రవాహం లేకపోవడం రైతులకు శాపంగా మారింది. ఎత్తిపోతల కింద ఏడాదికి మూడు పంటలు పండాల్సి ఉండగా ఒక్క పంట కూడా గగనమైంది. సాగునీటి ప్రాజెక్టలకు పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెబుతున్నా ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను గాలికొదిలేసింది. పచ్చని పంటల తో కళకళలాడిల్సిన భూములు బీళ్లుగా దర్శనమిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలోని ఎత్తిపోతల పథకాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

\- ఎమ్మిగనూరు

గురుజాల.. నష్టాలే అధికం



పనిచేయని గురుజాల ఎత్తిపోతల పథకం

- ఆయకట్టు 800 ఎకరాలు
- గురుజాల, రాయచోటి గ్రామాల రైతులకు లబ్ధి
- ప్రస్తుతం పంపుహౌస్‌లో మోటార్లు పనిచేయడం లేదు.
- కొత్తగా మోటార్లు కొనుగోలు కోసం రూ. 40 లక్షలు మంజూరైనా కొనుగోలు జరగలేదు.
- సగానికిపైగా వర్షాధార పంటలు సాగు చేశారు.
- పలుచోట్ల పంట సాగు చేయకుండా బీడు భూములుగా వదిలేశారు.
- తుంగభద్రలో నీరు చేరితేనే రైతులపంట పండేది.

టి.సోమల గూడూరు.. అందదు నీరు

- ఆయకట్టు 600 ఎకరాలు
- టి.సోమలగూడూరు, రాయచోటి రైతులకు నీరు అందించాలి.
- మూడు మోటార్లు పనిచేస్తున్నా ప్రస్తుతం ఒక్క ఎకరాకు నీరివ్వని పరిస్థితి. పైపులైను ధ్వంసం కావడంతో పట్టించుకోవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.
- ఉల్లి, వేరుశనగ, మొక్కజొన్న, పత్తిలో సగానికిపైగా ఎండుముఖం పట్టాయి.

తీరని పూల'చింత' :



గురురాఘవేంద్రప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పూలచింత ఎత్తిపోతల పథకం కింద 4,800 ఎకరాలు సాగుకావాల్సి ఉంది. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవటం, గ్రావీటి లింక్ కెనాల్‌లో, రిజర్వాయర్‌లో అక్రమంగా మోటర్లు బిగించి నీటిచౌర్యానికి పాల్పడుతుండటంతో ఏటా 800 ఎకరాలకు కూడా నీరు పారడంలేదు.ఈ ఏడు ఇప్పటి వరకు ఎత్తిపోతల మోటర్లు మోగిందే లేదు.

పేట.. అంతా కటకట

- ఆయకట్టు 225 ఎకరాలు
- కనకవీడు, కె.పేట గ్రామాల రైతులకు నీరివ్వాల్సి ఉండగా, ఏటా 150 ఎకరాలకు మించి పంట సాగు చేయడం లేదు
- రెండు మోటార్లు పనిచేస్తున్నాయి, ఒక మోటారు పనిచేయడం లేదు
- ఉల్లి, శనగ, వాము, పత్తి, వేరుశనగ సాగుస్తున్నా వర్షాధారమే ప్రధానమైనది
- కమిటీ ఏర్పాటు చేయకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం రెండేళ్లుగా నిరుపయోగంగా మారింది.

కనకవీడు.. కన్నీళ్లే తోడు



కనకవీడు రిజర్వాయర్ ద్వారా 4300 ఎకరాలకు సాగునీరందించాలనీ లక్ష్యం. అయితే నిర్దేశించిన ఆయకట్టులో ఇంతవరకు ఎకరా ఆయకట్టు కూడా తడవలేదంటే అధికార పార్టీనేతలు, అధికార యంత్రాంగం చిత్తశుద్ధికి నిదర్శణం. అక్రమంగా చెరువు నుంచి పంటపొలాలకు భూగర్భపైపులైన్లు వేసుకొంటున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు.

పంట ఎండిపోయింది



పథకానికి మోటార్లు పని చేయడంలేదు. దీనికి మూడు మోటార్లు అమర్చారు. అలాగే లీకై నా పైపును తొలగించి కొత్త పైపును అమర్చినా లీకులు ఉన్నాయి. పథకం పరిధిలో నాకు 20 ఎకరాలు ఉంది. స్కీం పనిచేయకపోవడంతో నది నుంచి సొంతంగా వేసుకున్న పైపులైను కింద 4 ఎకరాల్లో పత్తి సాగు చేశా. మిగిలిన భూమి బీడుగానే పెట్టేశాను.ఈ ఏడు నదిలో నీరు లేక అదీ ఎండిపోయింది.

\- జాన్, గురుజాల

మాచాపురం..ట్రయల్ రన్‌తోనే సరి



4083 ఎకరాలకు సాగునీరందించే మాచాపురం ఎత్తిపోతల పథకం ఆది నుంచే సమస్యల వలయంలో చిక్కుకుంది. ప్రారంభంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఆ తర్వాత అధికారుల అలసత్వంతో ట్రయల్ రన్‌తోనే కాలం గడిపారు. గత ఏడాది ఖరీఫ్‌లోనే సాగునీరు అందిస్తామని అధికార పార్టీ నేతలు, అధికార యంత్రాంగం చేసిన ప్రసంగాలు ఉత్తర కుమార ప్రగల్భాలుగా మిగిలాయి. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ట్రైల్‌రన్ చేయగా ఇబ్రహీంపురం..పేట గ్రామాల పొలాల్లో పైపులైన్లు పగిలిపోయి నేతలు పరిహాసమయ్యారు. చివరకు అధికార పార్టీ నాయకులకు చేపల చెరువుగా మారింది.

నాగలదిన్నె .. నీరేదన్నా..



1200 ఎకరాలకు సాగునీరందించే నాగలదిన్నె ఎత్తిపోతల పథకాన్ని ఏడాది క్రితం రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ ప్రారంభించారు. నిర్మాణానికీ రూ.12 కోట్లు ఖర్చు చేశారు. కనకవీడు, నాగలదిన్నె, చిన్నకొత్తిలి, నందవరం రైతులకు ఉపయోగపడుతుందనుకున్న ఈ పథకం ద్వారా ఒక్క ఎకరాకు నీరందలేదు.రైతుల పొలాలకు నీరుపారించే అంతర్గత కాలువలు అసంపూర్తిగా మిగిలాయి. పైపులైన్లులు లీకేజీ మయమయ్యాయి.

ారమాయే!



పత్తికొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం బయట నిరీక్షిస్తున్న ప్రజలు

పెను భారం పడనుంది. పెంచిన ధరలు ఖరారు కావడంతో అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ ఇప్పటికే కంప్యూటీకరణ చేపడుతున్నట్లు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులు సోమవారం తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఏడాదికోసారి రిజిసే్ట్రషన్ చార్జీలు పెంచుతూ పోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చివరి రోజు జోరుగా రిజిస్ట్రేషన్లు

ఆగస్టు 1వ తేదీ నుంచి భూములు, స్థలాలు, భవనాల మార్కెట్ విలువలు పెరగనుండటంతో మూడు రోజులుగా జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయంలో రద్దీ నెలకొంది. అమ్మకం, కొనుగోలుదారులతో కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. చివరి రోజు సోమవారం కర్నూలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 120 చొప్పున రిజిస్ట్రేషన్లు జరిగినట్లుకర్నూలు సబ్ రిజిస్ట్రార్ –2 కేశవ ప్రకాష్ వెల్లడించారు. కల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 150 రిజిసే్ట్రషన్లు జరిగాయి. ఆత్మకూరు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో 47 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ మురళీధర్‌రావు తెలిపారు. చీకటిపడిన తరువాత కూడా డాక్యుమెంట్ రైటర్లు పని చేస్తూ కనిపించారు. పత్తికొండలో చివరి రోజు 65 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ కె.శివకుమార్ తెలిపారు. రాత్రి 9గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది.

కర్నూలు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

వరి..వర్రీ లేకుండా!

- ఆగస్టు 15 వరకు నారుమళ్లు పోసుకోవచ్చు
- విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ
- బనవాసి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త సూచనలు



పాడి-పంట

కర్నూలు(అగ్రికల్చర్):

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది జిల్లాలో ఆశించిన స్థాయిలో పంటలు సాగు కాలేదు. రైతుల ఆశలన్నీ కేసీ కెనాల్, తెలుగుగంగ, ఎల్ఎల్‌సీలపైనే ఉన్నాయి. నీరు వస్తే వరి సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్ని కొన్ని ప్రాంతాల్లో ముందస్తు నారుమళ్లు పోసుకున్నారు. సాధారణ ఖరీఫ్ సీజన్‌కు వేసుకోవాల్సిన వరి రకాలు, నీరు రావడం ఆలస్యమైతే ఆలస్యంగా నాటడానికి అనువైన రకాల వివరాలను బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహుడు తెలిపారు. వర్షాధారంగా పండించడానికి అనువైన రకాలనూ సూచించారు. పూర్తి వివరాలు శాస్త్రవేత్త మాటల్లోనే..

రాష్ట్రంలో వరి పండించే జిల్లాలో కర్నూలు కూడా ఒకటి. భారీ వర్షాలు కురిసి కాలువలకు నీరు వస్తే.. సాధారణ ఖరీఫ్‌కు సాంబ మసూరి(బీపీటీ 5204), నంద్యాల సన్నాలు, సోనా మసూరి, ఎన్ఎల్ఆర్ 3041, నెల్లూరు సోనా, ఆర్ఎన్ఆర్ 2458(కృష్ణ), దీప్తి రకాలు అనుకూలంగా ఉంటాయి.

➡ నీరు రావడం ఆలస్యమైతే సాంబ మసూరి, సోనా మసూరి, నంద్యాల సన్నాలు, ఎన్ఎల్ ఆర్ 3449, ఎన్ఎల్ఆర్40024(శ్వేత), సత్య, సోమశిల రకాలు సాగు చేసుకోవచ్చు.

➡ వర్షాధారం కింద శ్రీసత్య, జేజీఎల్ 17004(ప్రద్యుమ్న), వరాలు రకాలు అనుకూలంగా ఉంటాయి.

➡ సాంబ మసూరి(బీపీటీ 5204) రకం 145–150 రోజుల్లో హెక్టారుకు 7 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

➡ సోనామసూరి (బీపీటీ3291) రకం పంటకాలం 145 రోజులుంటుంది. ఇది 6.25 టన్నుల దిగుబడి వస్తుంది. అగ్గి తెగులును తట్టుకుంది.

➡ దీప్తి(ఎంటీవీ4870) రకం 150 రోజులు ఉంటుంది. 6.2 టన్నుల దిగుబడి వస్తుంది. ఈ పంట పడిపోదు.

➡ సోమశిల(ఎన్ఎల్ఆర్ 33358) రకం 105 నుంచి 110 రోజులుంటుంది. 6.25 టన్నుల మేర దిగుబడి వస్తుంది. అగ్గి తెగులును తట్టుకుంటుంది.

➡ నంద్యాల సన్నాలు(ఎన్‌డీఎల్ఆర్–8) రకం పంట కాలం 135 రోజులుంటుంది. 7.5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. దోమను తట్టుకుంటుంది.

➡ నెల్లూరు మసూరి ఎన్ఎల్ఆర్ 34449 రకం 125 రోజుల్లో కోతకు వస్తుంది. 7.5 టన్నుల దిగుబడి వస్తుంది. అగ్గి తెగులును తట్టుకుంటుంది.

➡ ప్రద్యుమ్న జేజీఎల్ 17004 రకం 100 రోజులకు కోతకు వస్తుంది. 5.6 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. అగ్గి తెగులును తట్టుకుంటుంది.

విత్తన శుద్ధి...

కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బెండిజమ్ కలిపి విత్తన శుద్ధి చేసి నారుమళ్లలో చల్లాలి. ఒక గ్రాము కార్బెండిజమ్ ఒక లీటరు నీటికి కలిపిన ద్రావణంలో విత్తనాలను 16 నుంచి 24 గంటలు నానబెట్టి మరో 24 నుంచి 36 గంటలు మండెకట్టి నారు పోయాలి.

➡ 5 సెంట్ల నారుమడికి(200 చ.మీ) 200 కిలోల పశువుల ఎరువు దమ్ములో వేసి కలిపి దున్నాలి. నత్రజని 2 కిలోలు(4.4 కిలోల యూరియా), భాస్వరం ఒక కిలో(6.25 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎస్ఎస్‌పీ), పొటాష్ ఒక కిలో(1.6 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్(ఎంఒడీ) అవసరం.

➡ భాస్వరం, పొటాష్‌లను విత్తనం వేసేటప్పుడు ఆఖరు దుక్కిలో వేయాలి. నత్రజని ఒక కిలో విత్తనం వేసేటప్పుడు, మిగిలిన ఒక కిలో 10–15 రోజుల తర్వాత నారు మడికి వేయాలి.

➡ ఒక సెంటుకు(40 చ.మీ) 5 కిలోల విత్తనం వేస్తే ఎకరాకు 20 కిలోల విత్తనం సరిపోతుంది. నారుమడిలో నీరు పలుచగా ఉండాలి. మొదటి వారంలో నీరు పెడుతూ తీస్తూ మడిని ఆరబెట్టాలి. తర్వాత మడిలో 2–3 సెంటీ మీటర్ల నీటిమట్టం ఉండాలి.

➡ కలుపు నివారణకు 5 సెంట్ల నారుమడికి బెండిమోకార్బ్ 75 ఎంఎల్/ బుటాక్లోర్ 50 ఎంఎల్/ ప్రెటిలాక్లోర్ 40 ఎంఎల్/ పైరజోసల్ఫ్యూరాన్ 5 గ్రాము(ప్రీ ఎమర్జెన్సీ కలుపు మందు).. 10 లీటర్ల నీటిలో కలిపి విత్తనం పోసిన 48 గంటల లోపు చల్లాలి.

➡ 12 నుంచి 15 రోజుల తర్వాత సైటాలోఫాప్–పి–బ్యూరైన్(క్లించర్) 20 ఎంఎల్ 10 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి. నాటే రెండు రోజుల ముందు నారుమడిని నీటితో నింపితే వేరుదెబ్బతినదు.

విత్తన మోతాదు..

నారు పెంచి నారు నాటే పద్ధతికి ఎకరాకు 20–25 కిలోల విత్తనం సరిపోతుంది. గొర్రుతో విత్తనం వేస్తే ఎకరాకు 30–35 కిలోలు అవసరం. నేరుగా విత్తనం చల్లే పద్ధతికి 10–12 కిలోలు, శ్రీ పద్ధతికి ఈ కిలోలు, డ్రమ్ సీడర్ పద్ధతికి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి.

రుణాల దరఖాస్తుకు

గడువు పెంచండి

- ఐక్యవాల్మీకి పోరాట కమిటీ, వీఆర్‌పీఎస్ ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న వాల్మీకులు

కర్నూలు(అర్బన్): బీసీ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించాలనే ప్రధాన డిమాండ్‌పై సోమవారం ఐక్య వాల్మీకి పోరాట కమిటీ, వీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వాల్మీకి పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు బుర్రా ఈశ్వరయ్య, వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు జూలై 31తో గడువు ముగిసిందన్నారు. అర్హత కలిగిన వారు చాలా మంది దరఖాస్తు చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వాల్మీకుల జనాభా అధికంగా ఉన్నందున దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె. రామకృష్ణ మాట్లాడుతూ.. బీసీ సబ్‌ప్లాన్‌కు రూ.20 వేల కోట్లు కేటాయించాలన్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ఏఈఓ సుబ్రమణ్యంకు వినతి పత్రం అందించారు. వీఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు గిడ్డయ్య, న్యాయవాది స్వాములు, నగర అధ్యక్షుడు బోయ నాగేశ్వర నాయుడు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మహేంద్రబాబు, జిల్లా కార్యదర్శి బోయ గోపి, బీసీ నాయకులు రామకృష్ణ, బాలాజీ పాల్గొన్నారు.

ఏఏవై కార్డుపై కిలో చక్కెర

కర్నూలు(అగ్రికల్చర్): ప్రజా పంపిణీ ద్వారా ఆగస్టు నెలలో అంత్యోదయ అన్న యోజన కార్డుకు కిలో ప్రకారం చక్కెర పంపిణీ చేయనున్నారు. ప్రజాపంపిణీ ద్వారా గతంలో ప్రతి కార్డుకు అరకిలో చక్కెర పంపిణీ జరిగేది. అయితే రెండు నెలలుగా పంపిణీ ఆగిపోయింది. ఆగస్టు నెల నుంచి మాత్రం అంత్యోదయ అన్న యోజన కార్డుకు కిలో ప్రకారం పంపిణీ చేయనున్నారు. జిల్లాలోని ఈ కార్డులకు 59 టన్నులకు పైగా చక్కెర అవసరం ఉండగా ఓపెనింగ్ బ్యాలెన్స్‌ను మినహాయించి 33.193 టన్నులు స్టాక్ పాయింట్‌ల నుంచి డీలర్లకు ఇచ్చారు. ఆగస్టు నెలకు 1,441 టన్నుల గోధుమ పిండి కేటాయించగా.. 300 టన్నులు మాత్రమే వచ్చింది. దీనిని కర్నూలు, గూడూరు, డోన్, నందికొట్కూరు, నంద్యాల, బనగానపల్లి, కోవెలకుంట్ల, వెల్దుర్తి స్టాక్ పాయింట్‌లకు మాత్రమే కేటాయించారు. ఆగస్టు నెలకు సంబంధించి జిల్లాలోని 2,422 చౌకదుకాణాలకు ఓపెనింగ్ బ్యాలెన్స్‌ను మినహాయించి 16,669.444 టన్నుల బియ్యం కేటాయించారు. షాపింగ్ మాల్ కింద మిగిలిపోయిన శనగ పప్పు 150 టన్నులు వివిధ స్టాక్ పాయింట్లకు కేటాయించారు. కార్డుదారులు ఈ సరుకులను డీలర్ల ద్వారా పొందాలని పౌరసరఫరాల అధికారులు తెలిపారు.

తేలికపాటి వర్షాలు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో వివిధ మండలాల్లో ఆదివారం రాత్రి తేలికపాటి వర్షాలు కురిశాయి. అయితే ఇవి నీటిపారుదల సదుపాయం ఉన్న మండలాలకే పరిమితమయ్యాయి. వర్షాధారంగా పంటలు సాగు చేసిన సి.బెలగల్, కల్లూరు, ప్యాపిలి, ఎమ్మిగనూరు, డోన్, కర్నూలు మండలాల్లో జల్లులు కురిశాయి. జిల్లా మొత్తం మీద 4.3 మిమీ వర్షపాతం నమోదు అయింది. వెలుగోడులో 39.4, బండి ఆత్మకూరులో 27.8, మహానందిలో 26.8, నంద్యాలలో 22.0, ఆళ్లగడ్డలో 17.4, గడివేములలో 13.6, మిడుతూరలో 12.0 మి.మీ ప్రకారం వర్షాలు కురిశాయి. జూలై నెల సాధరణ వర్షపాతం 117.2 మిమీ ఉండగా నెల ముగిసే సరికి 63.5 మి.మీ నమోదు అయింది.

అబ్దుల్లాపురం ఫీల్డ్ అసిస్టెంట్‌పై వేటు

వెలుగోడు: ఉపాధి హామీ పథకం అబ్దుల్లాపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.చంద్రశేఖర్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఆయనకు సహకరించిన ఉపాధి హామీ పథకం ఏపీవో అలివేలు మంగమ్మకు ఎంపీడీవో శివనాగ ప్రసాద్ షోకాస్ నోటీసులు అందజేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ..గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడినట్లు గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందడంతో ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఉపాధి సిబ్బంది పనులను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.

క్రేన్ ఢీకొని కూలీ మృతి



మృతిచెందిన సవారి

కర్నూలు(టౌన్): రోడ్డు దాటుతుండగా క్రేన్ ఢీకొనడంతో ఓ కూలీ అక్కడికక్కడే మృతి చెందారు. సోమవారం ఉదయం ఈ సంఘటన కర్నూలులో చోటుచేసుకుంది. స్థానిక బిర్లాగడ్డకు చెందిన కాశపోగు సవారి(59).. తన మేనల్లుడు జమ్మన్న ఇంట్లో ఉంటూ కూలీ పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో రైతుబజార్ సమీపంలోని చర్చి వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో అటువైపు వస్తున్న హైడ్రాలిక్ క్రేన్ అతనిని ఢీకొట్టింది. దీంతో తీవ్ర రక్తగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు మూడవ పట్టణ పోలీసులు తెలిపారు.

రైతుమిత్ర సంఘాలను బలోపేతం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు విజయ్ కుమార్



మాట్లాడుతున్న విజయ్ కుమార్

ఓర్వకల్లు : మహిళా పొదుపు సంఘాల తరహాలోనే రైతు మిత్ర సంఘాలను కూడా బలోపేతం చేయాలని ప్రకృతి వ్యవసాయ విభాగపు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు విజయ కుమార్ అన్నారు. స్థానిక పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో సమీక్ష నిర్వహించారు. ఏవో మధుమతి ఆద్వర్యంలో జరిగిన సమావేశానికి విజయ కుమార్‌తో పాటు జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఏడీఎ వీరారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన రైతు మిత్ర సంఘాలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, భైరాపురం, మీదివేముల, ఎన్. కొంతలపాడు గ్రామాల్లో తొలి విడతగా 64 రైతుమిత్ర సంఘాలను తయారు చేసినట్లు ఏఓ మధుమతి తెలిపారు. అనంతరం విజయ కుమార్ మాట్లాడుతూ.వర్షాభావ పరిస్థితులను అధిగమించేదుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందన్నారు. సమావేశంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కో–ఆర్డినేటర్లు లింగన్న గౌడు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేసీ వాటాకు గండికొట్టే యత్నం

- ఇదే జరిగితే నంద్యాల, ఆళ్లగడ్డ రైతాంగానికి తిప్పలు

కర్నూలు(అర్బన్): కేసీ నీటి వాటాకు గండి కొట్టే యత్నాలు సాగుతున్నాయి. విజయవాడలో జరిగిన సమావేశం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. కేసీ కెనాల్‌కు ప్రతి ఏడాది మన వాటాగా 10 టీఎంసీల నీరు విడుదల కావాల్సి ఉంది. అయితే ప్రతి సంవత్సరం జరుగుతున్న విధంగానే ఈ ఏడాది కూడా కేసీ వాటా నీటిని అనంతపురం జిల్లాకు తరలించేందు సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఇదే జరిగితే నంద్యాల, ఆళ్లగడ్డ ఆయకట్టు రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు తమ గళం విప్పకపోతే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని వారు ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారు.

ఎల్లెల్సీ రైతులకు తిప్పలే..

కర్నూలు నగరంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు జూలై 30వ తేదీన జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. తుంగభద్ర డ్యాం నుంచి నదిలోకి 2 టీఎంసీల నీటిని విడుదల చేయించాలని నిర్ణయించారు. డ్యాం నుంచి 2 టీఎంసీల నీటిని నదికి వదిలితే .60 టీఎంసీ నీరు సుంకేసులకు చేరే అవకాశాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని సోమవారం విజయవాడలో జరిగిన సమావేశంలో జిల్లాకు చెందిన జనవనరుల శాఖ ఉన్నతాధికారులు ఈఎన్‌సీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం టీబీ డ్యాంలో 40 టీఎంసీల నీరు ఉంది. ఈ నేపథ్యంలో 2 టీఎంసీలను కర్నూలు తాగునీటి అవసరాలకు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే టీబీ డ్యాం నుంచి నదిలోకి 2 టీఎంసీల నీరు విడుదల చేయడం జరగదని, ఎల్ఎల్‌సీ వాటాగా మనకు రావాల్సిన 6 టీఎంసీల నీటి నుంచి 2 టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీ స్పష్టం చేసినట్లు సమాచారం. మనకున్న ఎల్ఎల్‌సీ నీటి వాటా నుంచి 2 టీఎంసీల నీటిని ప్రస్తుతం కర్నూలు అవసరాలకు వాడుకుంటే, భవిష్యత్తులో ఎల్ఎల్‌సీ రైతులు తీవ్ర ఇబ్బంధులు ఎదుర్కోవాల్సి వస్తుందని నీటి పారుదల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా ఉపాధ్యాయుల కౌన్సెలింగ్


కౌన్సెలింగ్‌కు హాజరైన టీచర్లు

కర్నూలు (టౌన్): నాల్గోవ రోజు సోమవారం ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో సోమవారం ఉదయం 1000వ నంబర్ నుంచి 1500 వరకు సీరియల్‌గా ఉన్న ఉపాధ్యాయుల పేర్లను పిలిచారు. రాత్రి 10 గంటల వరకు కౌన్సెలింగ్ కొనసాగుతుంది. లాంగ్వేజ్ పండిట్లు, హిందీ పండింట్ల కౌన్సెలింగ్ ముగిసింది. మంగళవారం మ్యూజిక్, క్రాఫ్ట్, డ్రాయింగ్, టైలరింగ్ సంబంధించిన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్య శాఖాధికారులు తెలిపారు. కౌన్సెలింగ్ పూర్తయినా ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చిన తరువాతనే రిలీవ్, జాయినింగ్ ఉంటాయని వారు తెలిపారు.

నేనెవరో తెలుసుకుని మాట్లాడు..

– ఎంఈఓను బెదిరించిన ఎస్ఎస్ఏ ఏఈ

పోతులపాడు (జూపాడుబంగ్లా):


మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు, హెచ్ఎం శేఖర్

'నేను అధికారపార్టీ నాయకుని బంధువును.. నేను ఎవరో తెలుసుకొని మాట్లాడండి.. నేను చెప్పినట్లు చేయకపోతే నీకు బదిలీ తప్పదు' అంటూ జూపాడుబంగ్లా ఎంఈఓ శ్రీనివాసులను.. ఎస్ఎస్ఏ ఏఈ రమేష్ బెదిరించారు. విధినిర్వహణలో భాగంగా ఎంఈఓ సోమవారం చాబోలు, పోతులపాడు పాఠశాలలను తనిఖీ చేశారు. పోతులపాడు పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి సబంధించిన వివరాలు తనకు తెలియకుండా ఎలా చేపడతారని పాఠశాల హెచ్ఎం శేఖ ర్‌ను ప్రశ్నించారు. ఎస్ఎంసీ కమిటీ కన్వీనర్ అయిన హెచ్ఎం తీర్మా నం, సభ్యుల సంతకాలు, పనులను ఎవ్వరికి ఇచ్చినారనే విషయం, కాంట్రాక్టర్ సంతకాలు ఏవీలేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడాన్ని ఎంఈఓ తప్పుపట్టారు. వెంటనే ఎస్ఎస్ఏ ఏఈ రమేష్‌కు ఫోన్‌చేసి వివరాలు అడగ్గా సరైన సమాధానం చెప్పకపోగా 'నేను ఎవరో తెలుసుకొని మాట్లాడు సార్.. నేను అధికారపార్టీకి చెందిన నాయకుని బంధువునంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఎంఈఓ మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఓ అధికార పార్టీ నేతతో కూడా ఫోన్ చేయించినట్లు చెప్పారు. మరుగుదొడ్లను ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్మించాలన్నారు. ఈ విషయంపై ఎస్ఎస్ఏ ఏఈ రమేష్‌ను వివరణ కోరగా తాను ఎంఈను బెదిరించలేదని, ఆయనే మండలంలో చేపట్టిన పనుల్లో పర్సెంటేజీలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■BSC (Agriculture)కి అడ్మిషన్లు జరుగుచున్నవి. అడ్మిషన్లు ఉన్న PRO / Consultants సంప్రదించండి : Sri Balaji AG BSC Nellore. Call : 81430 01008, 81430 02008. [N-3609]

ఇంటర్ పాస్/ ఫెయిలైనా డిగ్రీ

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్శిటీల దూర విద్య ద్వారా B.Sc, B.A (All), B.Com, CA, BBM, BCA, B.Com-Gen రెగ్యులర్ & డిస్టెన్స్. హాస్టల్ కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410, 08518-274230. [L-597182]

COMPUTER EDUCATION

■ గత 29 సం॥లుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న NICE COMPUTERS M.S.Office, DTP, Tally, H.W, AUTO CAD, C, C++, JAVA, Spoken English, Beside Sri Rama Talkies, KNL - 93968 61308 [L-597241]

గెలాక్సీ ఆర్మీ కోచింగ్

■అనంతపురం: గెలాక్సీ డిఫెన్స్ అకాడమి నందు రన్నింగ్ ట్రాక్, LONG జంప్, బిగ్‌జాగ్, మంకీరోప్, పుల్‌అప్స్, CHIN UPS, ప్రొజెక్టర్ ద్వారా ఇండోర్ క్లాసెస్ సౌకర్యాలతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, B.S.F, C.I.S.F, C.R.P.F, S.S.B షార్ట్/లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వబడును. 8179344776. [A-3223]



■We construct houses at your places early with reasonable cost. we have 22 yrs experience in construction. Ph: 70957 67543. [L-598103]

PLOT FOR SALE

■గవర్నమెంట్ ఉద్యోగులకు మరియు IT రిటర్న్సు ఉన్నవారికి శుభవార్త! అభివృద్ధికి అద్భుత అవకాశం ఉన్న అమరావతి ప్రక్కన బుద్ధ విగ్రహానికి $3^1/2$ కి.మీ. దూరంలో హైవే ప్రక్కన అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన మా వెంచర్స్ నందు 133, 150 గజాల ప్లాట్లను కేవలం 50% ధర చెల్లించి మిగిలిన మొత్తం బ్యాంక్‌లోన్ ద్వారా పొంది స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకావం కలదు. చ॥ గం॥ 9,900/– మాత్రమే. సంప్ర: 82975 31286. [L-597233]

■ప్లాట్లు.. ప్లాట్లు.. ఓర్వకల్లులో సోలార్ రోడ్డు హైవేకు 1.5 కి.మీ. దూరంలో నూతన వెంచర్‌లో ప్లాట్లు కలవు. సైజు: 28x40 (2–56) సెంట్లు కేవలం 1,70,000/– మాత్రమే. సెల్: 81064 22930. [L-597240]

HOUSE FOR SALE

■కర్నూలు – కోడుమూరు రోడ్డులో సెయింట్ క్లారిట్ స్కూల్ దగ్గర 2 బెడ్ రూం ఇండిపెండెంట్ హౌసెస్ కట్టించి ఇవ్వబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. 99859 46446, 81430 90591. [L-597176]

LAND FOR SALE

■కర్నూలు – ఓర్వకల్లు నుండి 1.5 కి.మీ తిప్పాయి పల్లె రోడ్డుకు 4 ఎకరముల పొలం , ఇండస్ట్రియల్, సోలార్ ప్లాంట్‌కు, విమానా శ్రయానికి చేరువలో పొలం అమ్మబడును. 94419 59643, 99083 52807. [L-597134]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■విఘ్నేశ్వర పేపర్ ప్లేట్ మిషన్స్ తక్కువ రేటులో అమ్మకానికి కలవు. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ & మిషన్ వారంటి కలదు. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ ఫ్రీ. Ph: 99858 52307 [G-618119]

SEPTIC TANK



■సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, బంగారు పేట, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-598101]



■కర్నూలు పట్టణం నందు ప్రముఖ సంస్థలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, వార్డు బాయ్స్, ఆయాలు కావలెను. వయస్సు: 25–45 సం॥. సెల్: 99493 23299. [L-598102]

■బెంగుళూరు, హైదరాబాద్, చెన్నైలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మరియు టీచర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ, ఆఫీస్ బాయ్స్ ఇన్‌చార్జ్, సూపర్‌వైజర్స్ ఉద్యోగాల కొరకు సంప్ర: 80961 26991. [L-598002]

■కర్నూలులో పేరొందిన కంపెనీలో పార్ట్/ఫుల్ టైంగా వర్క్ చేస్తూ నెలకు 10–20 వేలు సంపాదించుకొనే అవకాశం. 20 సం॥లు పైబడిన స్త్రీ/పు లు సంప్ర: 84668 49005. [L-597232]

■R.R. Bevarages నందు పని చేయుటకు APE ఆటో డ్రైవర్ / హెల్పర్ కావలెను. జీతం: 8,500/- Including All Allovences. టైం : 8 AM - 7 PM. Opp: పంచాయతీ ఆఫీస్, దిన్నెదేవరపాడు, కర్నూలు – 94905 20839. [L-597200]

■హైదరాబాద్ సమీపంలోగల ప్రముఖ ఫర్నీచర్ ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు హెల్పర్, ప్యాకర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (చదువు, అనుభవం అవసరం లేదు.) వెంటనే జాయినింగ్, రూం + భోజనం ఫ్రీ, జీతం: 10-12 వేలు, సెల్: 97039 28465. [L-597218]

■కర్నూలు, నంద్యాల, బనగానపల్లె, తాడిపత్రి, ఎర్రగుంట్ల, గుంతకల్లు, జమ్మలమడుగు సమీపంలో గల సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th, వయస్సు: 20–45, జీతం: 8–12 వేలు + OT, ఫ్రీ రూం + క్యాంటీన్, సెల్: 79974 25497. [L-597219]

■Wanted Lecturers to work in Junior College. Qly: MCA, M.Sc, Computers, B.Tech Computers. Cont: Kurnool. Cell: 99890 66432. [L-598003]

■ఆర్మీ, రైల్వే, నేవీ, ఏర్‌ఫోర్స్, CRPF, BSF, సివిల్ కానిస్టేబుల్,APSP, ITBPకై (స్త్రీ/పు)శిక్షణతో ఉద్యోగం పొందండి. అ:8-డిగ్రీ,ఫ్రీరూం, భో॥, జిమ్. వెంటనే ఫోన్ చేయండి. ఆర్మీ డిఫెన్స్, 9704112933. [W-618392]

■ హైదరాబాదు ఫైవ్‌స్టార్ హోటల్ లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీతం 6 వేలు నుండి 12 వేలు రూం+మీల్స్ ఫ్రీ డైరెక్ట్ నో ఫీజ్‌సంప్ర: 9032284344, 9030284344. [C-617039]

■మీరు నిరుద్యోగులా: అయితే మా సంస్థ ద్వారా మీ ఏరియాల్లో ఫుల్‌టైం+పార్ట్‌టైం జాబ్ చేయుటకు M/F 10 మందికి అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. 99120 15528. [R-216]

■ HYD 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాట రింగ్ బాయ్స్ కావలెను.జీ:10వేల వరకు.రూం+మీల్స్ బస్ పాస్ ఫ్రీ.Age:18-25, (డైరెక్ట్‌జాబ్ No Fees)SAI Krishna Group. J.Hills, Hyd. 7032521758, 9553205592. [H-595530]

■SSC / ఇంటర్ (పాస్/ఫెయిల్) అయిన 16 మంది స్త్రీ/పులకు మా కంపెనీలో ఉద్యోగాలు. జీతం: 9,500/–+ కమీషన్ 3,500 + బోనస్ + ఫ్రీ రూమ్. 32 సం॥లోపు వారు సంప్ర॥ సింధు ప్రమోషన్స్, బొమ్మల సత్రం, నంద్యాల. 70329 39420. [A-3244]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బెల్ట్ షాపుల నియంత్రణకు దాడులు చేయండి

– వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశం

కర్నూలు(అగ్రికల్చర్): పట్టణ, గ్రామీణ ప్రాంతల్లో వెలసిన మద్యం బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బెల్ట్ షాపుల నియంత్రణ, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బెల్ట్ షాపులు నిర్వహించే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేంక్షించరాదని, ఎక్సైజ్, పోలీసు అధికారులు సామూహికంగా దాడులు చేయాలని ఆదేశించారు. మద్యం షాపుల నిర్వాహకులే బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, దాడులను ముమ్మరం చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా నుంచి కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ... నంద్యాల ఉప ఎన్నికల కోడ్ ఉన్నందున లబ్ధిదారుల ఎంపిక, గృహ నిర్మాణాల ప్రారంభం పనులు పెండింగ్‌లో ఉన్నట్లు నివేదించారు. బెల్ట్ షాపుల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. కర్నూలు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టి, ఎక్సైజ్ అధికారులు, సీపీఓ ఆనంద్ నాయక్, డీఎంహెచ్‌ఓ నరసింహులు పాల్గొన్నారు.

బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ కసరత్తు

కల్లూరు (రూరల్): నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు జిల్లా నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు కొందరి పేర్లను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిక చేసిన వారి పేర్లను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డికి పంపించినట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డిలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నట్లు తెలిపారు. మగ్బూల్ హుస్సేన్, అబ్దుల్ ఖాదర్, సి.పుల్లయ్య, ఎన్.మురళీకృష్ణ గుప్త, ఎస్.ఓబులేసు, సి.మోహన్‌రావు, కె.చిన్న వెంకటస్వామి, రియాజ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ఆర్‌యూ వీసీ


మహానందీశ్వరుడి దర్శనార్థం వచ్చిన వీసీ నరసింహులు

మహానంది: రాయలసీయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నరసింహులు సోమవారం రాత్రి మహానందికి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వర్‌రెడ్డి వారికి స్వాగతం పలికి పూజలు నిర్వహింపచేసి స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేయించారు.

ఓటరు కార్డులు పడేసిన ఘటనపై విచారణ


ఓటరు కార్డులు పడేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం


మద్దికెర: ఎం.అగ్రహారం గ్రామంలో ఓటర్ల కార్డులు పారివేతపై తహసీల్దార్ నరసింహులు సోమవారం విచారణ చేపట్టారు. ఈనెల 29వ తేదీన గ్రామంలో మురికి కాల్వలో ఓటర్ల కార్డులు పడేసిన విషయం పత్రికల్లో ప్రచురితం కావడంతో తహసీల్దార్ గ్రామానికి చేరుకుని ముగ్గురు బీఎల్‌ఓను పిలిపించి విచారించారు. అయితే 2014 ఎన్నికలపుడు కేవలం ఓటర్లుకు ఇచ్చేందుకు స్లిప్పులు మాత్రమే ఇచ్చారని, ఓటరు కార్డులు వచ్చాయనే విషయం అధికారులు చెప్పలేదన్నారు. కాగా ఇప్పటి వరకు ముగ్గురు తహసీల్దార్లు మారడంతో పారేసిన కార్డులు ముందుగా ఎవరికి ఇచ్చారో తెలియడం లేదు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట వీఆర్వో విజయ్‌కుమార్ ఉన్నారు.

ఎన్నెన్ని రూపాలో..



వినాయక విగ్రహాలు నగరంలో రూపు దిద్దుకుంటున్నాయి. బసవన్న, ఏనుగు, ఎలుక, సింహాసనాలు, నెమలి, ఢమరుకం, శంఖం, శివుడు, బాహుబలి తదితర రూపాల్లో గణపయ్య దర్శనం ఇవ్వనున్నారు.ఈనెల 25న వినాయక చవితిని పురస్కరించుకొని నగరంలో పెద్ద సంఖ్యలో వాటిని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్






నేడు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై సమావేశం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై వ్యవసాయ శాఖ దృష్టి సారించింది. వేరుశనగతో సహా వివిధ ప్రధాన పంటలకు అదును ముగియడంతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను ఖరారు చేసేందుకు మంగళవారం అనంతపురంలో 5 జిల్లాల వ్యవసాయాధికారులు సమావేశం కానున్నారు. ఖరీఫ్ సాధారణ సాగు 6,36,403 హెక్టార్లు ఉండగా ఈ నెల 31 నాటికి 3.65 లక్షల హెక్టార్లలో పంటలు సాగు అయ్యాయి. ఇందులో వర్షాభావం వల్ల 50 వేల హెక్టార్లలో పంటలు ఎండిపోయాయి. ఖాళీగా ఉన్న భూములతో పాటు పంటలు ఎండిపోయిన భూముల్లో ప్రత్యామ్నాయ పంటల అవసరం ఏర్పడింది. అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జేడీఏ ఉమామహేశ్వరమ్మతో సహా వ్యవసాయాధికారులు, నంద్యాల ఆర్ఏఆర్ఎస్, డాట్ సెంటరు, కృషివిజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొంటారు.

కొత్త చట్టాలతో ఉపాధి కోల్పోయే ప్రమాదం

కల్లూరు (రూరల్) : కొత్త చట్టాలతో ఆటో, లారీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని సీఐటీయూ నగర కార్యదర్శి మారెళ్ల విజయ్, నగర ఉపాధ్యక్షుడు రాజగోపాల్ అన్నారు. సోమవారం వన్‌టౌన్‌లో సూర్జిత్ భవన్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు ట్లాడుతూ ఆటో, లారీ కార్మికులపై ఆర్టీఓ, ట్రాఫిక్ పోలీసుల దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక :

వన్‌టౌన్ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎ.నాగరాజు, అధ్యక్షుడిగా నూర్‌అహ్మద్, ఉపాధ్యక్షులుగా బడెబై, శాలీబాషా, ప్రధాన కార్యదర్శిగా జె.రవికుమార్, సహాయ కార్యదర్శిగా మధు, కమిటీ సభ్యులుగా 14 మందిని ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఎం జోన్ కార్యదర్శి ఎస్ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

దాడులపై ప్రజా ఉద్యమం



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్‌డీపీఐ నాయకులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): దళిత, క్రైస్తవ, ముస్లింలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కోరుతూ ఆగస్టు 1 నుంచి 25వతేదీ వరకు ప్రజా ఉద్యమాన్ని తలపెట్టినట్లు సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) జాతీయ కార్యదర్శి అబ్దుల్‌వారిస్, రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లాఖాన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను సోమవారం స్థానిక వడ్డేగేరిలోని పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మైనార్టీలపై కొందరు హిందుత్వవాదులు దాడులకు పాల్పడుతున్నా ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడుల వివరాలు.. ప్రజలందరికీ తెలిసే విధంగా కరపత్రాల పంపిణీ, సభలు, సమాశాలు నిర్వహిస్తామని ఎస్‌డీపీఐ సయ్యద్‌షా నాయకుడు అబ్దుల్‌లతీఫ్ ఖాద్రి తెలిపారు. న్యాయవాది జమ్రూత్ సుల్తానా సాహబా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ చట్టానికి సీఎం తూట్లు పొడుస్తున్నారు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు మునెప్ప

కల్లూరు (రూరల్) : ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ చట్టానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూట్లు పొడుస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడు డి.నల్లన్న అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటితరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు.

నూతన కమిటీ ఎన్నిక..

భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి, నగర అధ్యక్షుడిగా నల్లన్న, ఉపాధ్యక్షులుగా మునిస్వామి, ఆనంద్, మహమ్మద్ హుసేన్, నగర కార్యదర్శిగా నరసింహులు, సహాయ కార్యదర్శులుగా రమేశ్, లక్ష్మన్న, డిప్యూటీ నగర కార్యదర్శిగా రహిమాన్, ట్రెజరర్‌గా దస్తగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జాన్, ప్రసాద్, రంగన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివుడికి రుద్రాభిషేకం



కైలాసగిరిస్వామి దేవాలయంలో శివుడి అలంకరణ

కర్నూలు(న్యూసిటీ): శ్రావణమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని పలు శైవ దేవాలయాల్లో శివునికి రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు. సప్తగిరి నగర్‌లోని కైలాసగిరిస్వామి , అశోక్ నగర్‌లోని శివాయలం, బళ్లారి చౌరస్తాలోని శ్రీరామ ఆంజనేయ స్వామి, తుంగభద్రనదీ ఒడ్డున వెలసిన నగరేశ్వరస్వామి, అరోరా నగర్‌లోని శివ రామాలయం, సంకల్‌బాగ్‌లోని భవానీ శంకరస్వామి ఆలయాల్లో పరమేశ్వరుడికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. స్వామికి అష్టోత్తర శతనామావళి మంత్రాలను వేద పండితులు పఠించారు. భక్తులు స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

జీవితాన్ని ఆనందంగా గడపాలి



వెంకటస్వామిని సన్మానిస్తున్న సహచర ఉద్యోగులు

కర్నూలు(అర్బన్): పదవీవిరమణ పొందిన వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకుడు మల్లికార్జున అన్నారు. సోమవారం కార్యాలయ సబార్డినేట్ వెంకటస్వామి పదవీ విరమణ సందర్భంగా స్థానిక డీడీ కార్యాలయంలో ఆయనను సహచర ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు అలీబాషా, ఆంజనేయులు, రవి, విజయ్, మద్దిలేటి, రామకృష్ణ, ముస్తాక్, సుంకన్న పాల్గొన్నారు.

శ్రీనివాస్ సేవలు మరువలేనివి



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కర్నూలు(కల్చరల్): ప్రభుత్వ శారదా సంగీత కళాశాలలో వీణ అధ్యాపకుడిగా పనిచేసిన శ్రీనివాస్ సేవలు మరువరానివని ఆ కళాశాల ప్రిన్సిపాల్ గోపవరం రామచంద్రన్ తెలిపారు. స్థానిక పాతబస్టాండ్‌లోని ఆ కళాశాలలో సోమవారం శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వీణ అధ్యాపకుడిగా రెండు దశాబ్దాల పాటు శ్రీనివాస్ వేలాదిమంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జ్యోతిర్మయి, రమణయ్య, ప్రదీప్, రాంప్రసాద్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల బరిలో ఎంఆర్‌పీఎస్

- అధికార పార్టీని ఓడించడమే లక్ష్యం
- ఎంఆర్‌పీఎస్ నగర అధ్యక్షుడు పీఎల్ మధు మాదిగ



మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ కర్నూలు అధ్యక్షుడు పీఎల్ మధు

కర్నూలు సీక్యాంప్ : నంద్యాల ఉప ఎన్నికల్లో ఎంఆర్‌పీఎస్ పోటీ చేస్తుందని ఎంఆర్‌పీఎస్ నగర అధ్యక్షుడు పీఎల్ మధు అన్నారు. సోమవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. ఎందుకంటే ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని చెప్పారు. నంద్యాల అభ్యర్థిగా భూపనపాటి నరసింహులు మాదిగను నిలబెడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు రాచపూడి ఆనంద్‌మాదిగ, మూలింటి మారెప్ప, సుదర్శనం, కాశపోగు సూరి, రాజ్‌కుమార్, కర్నూలు మండల కన్వీనర్ పడిదెంపాడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట రూ.44, వంకాయ రూ.32–38, బెండకాయలు రూ.22, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయలు రూ.20, బీరకాయలు రూ.14, క్యాలీఫ్లవర్ రూ.36, క్యారెట్ రూ.64, క్యాబేజీ రూ.24, బీన్స్ రూ.56, దొండకాయలు రూ.36, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.12–14, చౌళకాయలు రూ.20, బుడంకాయలు రూ.10, సోరకాయలు రూ.10, దోసకాయలు రూ.14, చిక్కుడు రూ.38, బీట్‌రూట్ రూ.36, ముల్లంగి గడ్డలు రూ.28, అల్లం రూ.60, క్యాప్సికం రూ.48, తమలపాకులు(సట్ట) రూ.35, కరివేపాకు రూ.40, నిమ్మకాయలు(డజన్) రూ.18–24, మునగకాయ (ఒకటి)రూ.3

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటే

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడీ 4) ఇబ్రహీం లోడీ

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతిని ధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ట్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director,
SIGMA,
Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
   The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
   D = T × S
   $T=\frac{D}{S}$; $S=\frac{D}{T}$
   D- Distance; T- Time, S-Speed
2. **Units**
   If Distance in km and Time in hours then Speed should be in: km/hr
   If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec
3. **Units conversion**
   1 km = 1000 m
   1 hr = 3600 sec
   To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
   To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$
4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $=\frac{2xy}{x+y}$
5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $=\frac{3xyz}{xy+yz+zx}$
6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$
7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
   A's Speed : B's Speed $=\sqrt{T_2}:\sqrt{T_1}$
8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.
9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.
10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
   1) 60 km/hr 2) 62 km/hr
   3) 64 km/hr
   4) Can't be determined
   5) None of these

BANK POs, Clerks Special
Quantitative Aptitude

Sol: Speed $=\frac{816}{12}$ =68 km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 25 km/hr
   3) 15 km/hr 4) 12.5 km/hr
   5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $=\frac{75}{25}=3$ hrs
Time taken to cover next 25 km of distance $=\frac{25}{5}=5$ hrs
Time taken to cover last 50 km of its journey $=\frac{50}{25}=2$ hrs
Average Speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$
$=\frac{75+25+50}{3+5+2}$
$=\frac{150}{10}=15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
   1) 85 km/hr 2) 82 km/hr
   3) 81 km/hr 4) 87 km/hr
   5) None of these

Sol: The speed of the train
$=\frac{1230}{5}=246$ km/hr
The speed of the truck
$=\frac{1}{3}\times 246=82\,\text{km/hr}$ ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
   1) 380 km 2) 440 km
   3) 360 km 4) 460 km
   5) None of these

Sol: The speed of the tractor
$=\frac{336}{21}=16$ km/hr
The speed of the bus
$=\frac{5}{2}\times 16=40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km ***Ans: 5***

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
   1) 3 hours 2) 6 hours
   3) 12 hours 4) 5 hours
   5) None of these

Sol: The time of first half of his journey $=\frac{12}{4}=3$ hours
The time of second half of his journey $=\frac{12}{8}=1\frac{1}{2}$ hours
The time for total journey
$=3+1\frac{1}{2}=4\frac{1}{2}$ hours ***Ans: 5***

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
   1) 5 : 4 2) 4 : 5
   3) 13 : 5 4) 5 : 13
   5) None of these

Sol: The required ratio
$=\frac{195}{3}:\frac{364}{7}=65:52=5:4$ ***Ans: 1***

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
   1) 30 minutes 2) 1 hour
   3) 1 hr 30 minutes
   4) 2 hours
   5) None of these

Sol: The time for total journey (without halting)$=\frac{522}{58}$=9 hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time
= 11 − 9 = 2 hours ***Ans: 4***

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
   1) 30 km/hr 2) 20 km/hr
   3) 35 km/hr 4) 36 km/hr
   5) None of these

Sol: The average speed of the car
$=\frac{3250}{65}$ =50 km/hr
The average speed of the bus
$=\frac{3}{5}\times 50$ =30 km/hr ***Ans: 1***

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
   1) 12 2) 14
   3) 11 4) 13
   5) None of these

Sol: The circumference of the circular path
$=2\pi r=2\times\frac{22}{7}\times 14=88$ meters
Distance covered by
B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A
= 88 − 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $=\frac{52}{4}=13\text{m/min}$. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
   1) 40 km/hr 2) 24 km/hr
   3) 15 km/hr 4) 18 km/hr
   5) None of these

Sol: Time for first 45 km $=\frac{45}{15}$=3hrs
Time for next 50 km$=\frac{50}{25}=2$ hrs
Time for last 25 km $=\frac{25}{10}$=2.5hrs
The average speed:
$=\frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5}=\frac{120}{7.5}=16$ km/hr ***Ans: 5***

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
   1) 24 min. 2) 27 min.
   3) 23 min. 4) 29 min.
   5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $=\frac{35}{60}$ hours
Distance $=\frac{35}{60}\times 69$ km/hr
Second case Speed
= 69 + 36 = 105 km/hr
Second case time
$=\frac{35}{60}\times 69\times\frac{1}{105}=\frac{23}{60}=23$ minutes ***Ans: 3***

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
   1) 6 km 2) 12 km
   3) 18 km 4) 24 km
   5) None of these

Sol: His average speed
$=\frac{2\times 15\times 60}{15+60}$
$=\frac{1800}{75}=24\,\text{km/hr}$
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house)
= ½ × 24 = 12 km
The distance between house and office $=\frac{12}{2}=6$ km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
   1) 3 km 2) 5 km
   3) 4 km 4) 3 ½ km
   5) None of these


Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time = $\frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time $=\frac{x}{4}$ hrs
The time difference in 2 days
= 9 + 6 = 15 minutes
$=\frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3}-\frac{x}{4}=\frac{1}{4}$
$4x-3x=3$
$x=3$ km ***Ans: 1***

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫి లిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.


జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.




బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి





కర్నూలు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017
సాక్షి

మాడ వీధుల్లో మద్దిలేటయ్య ఊరేగింపు


మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం, స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు, వేడుకలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు విశేష ద్రవ్య తిరుమంజనం, సుదర్శన హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతుడైన స్వామివారిని పల్లకీలో కొలువుంచి మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

వైభవోపేతం.. స్వాతి మహోత్సవం


సుదర్శన హోమం పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేదపండితులు

అహోబిలం(ఆళ్లగడ్డ): అహోబిల క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం వైభవంగా వేడుకలు నిర్వహించారు. నవనారసింహ క్షేత్రాల్లో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వాములు, అమ్మవార్లను తెల్లవారు జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దిగువ అహోబిలం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులైన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ ప్రహ్లాద వరదస్వామిని కొలువుదీర్చి అభిషేకం, తిరుమంజనం నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనబాగ్యం కల్పించారు. అనంతరం ప్రధానార్చకులు వేణుగోపాలణ్, మణియార్ సౌమ్యానారయన్ వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీసుదర్శన హోమం శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు.

అంతర్జాతీయ పోటీల్లో జిల్లాకు పతకాలు

- రెండు వెండి పతకాలు సాధించిన హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మిదేవి
- ఘనంగా సన్మానించిన ఎస్పీ గోపీనాథ్ జెట్టి


లక్ష్మిదేవిని సన్మానిస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు

కర్నూలు (టౌన్): 31వ మలేషియా ఇంటర్ నేషనల్ ఓపెన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు రెండు పతకాలు దక్కాయి. కర్నూలు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మిదేవి డిస్క్‌త్రో, షాట్‌పుట్‌లో వెండి పతకాలు సాధించింది. ఈ మేరకు ఆమెను సోమవారం ఎస్పీ గోపినాథ్ జెట్టి ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ షాట్‌పుట్, డిస్క్‌త్రో, జావెలిన్‌త్రోపాల్గొనగా రెండు ఈవెంట్‌లలో ఆమె పతకాలు దక్కించుకున్నారన్నారు. సన్మాన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ షేక్షావలి, వెంకటేష్, హోంగార్డు కమాండెంట్ చంద్రమౌళి, ఆర్ఐ రంగముని, పోలీసు సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ పోలీసులకు సన్మానం

పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఐదుగురిని జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టి సన్మానించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన సీఐ సురేంద్రబాబు, ఎస్ఐ మహమ్మద్‌నూర్ (నంద్యాల టూ టౌన్), ఏఎస్ఐ శేషారెడ్డి (బండి ఆత్మకూరు), ఇస్మాయిల్ (డోన్ రూరల్), ప్రభావతి (జూనియర్ అసిస్టెంట్ డీపీఓ)ను శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

చినుకు లేక తిప్పలాయెరన్నా!


ఆస్పరి: బిల్లేకల్లులో నీరు పోసి టమాట నారు నాటుతున్న కూలీలు



దేవనకొండ: ట్యాంకర్ నీటితో చౌళకాయ పైరుకు నీటిని పారిస్తున్న రైతు జగదీష్, (ఇన్‌సెట్) ట్యాంకర్

ఆస్పరి/దేవనకొండ:

ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతుకు ఈ ఏడాది కూడా కలిసి రాలేదు. సీజన్‌లో ప్రారంభంలోనే తడి పొడిగా వర్షాలు రావడంతో దిగుబడిపై ఆశలు పెంచుకున్న రైతులు వేలకువేలు అప్పులు చేసి అరకొర పదునులోనే విత్తనాలు వేశారు. మడులు కట్టి నారు పోశారు. మొలిపించుకుంటే వాన దేవుడు అన్యాయం చేయడన్న నమ్మకంతో పెట్టుబడులను మట్టిలో పోశారు. అయితే రైతు ఆశలకు విరుద్ధంగా వరుణుడు మొహం చాటేశాడు. దీంతో రైతులకు తిప్పలు తప్పలేదు. సాగు చేసిన పైరు వాడిపోతుంటే చూడలేక కొందరు రైతులు పెట్టుబడులు సైతం లెక్కచేయకుండా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తుంటే మరికొందరు నారుకు అదను తప్పిపోతుందని భావించి చెంబులతో నీరు పోసి ప్రధాన పొలంలో నాటుతున్నారు. ఆస్పరి, దేవనకొండ మండలాల్లో సోమవారం ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. ఆస్పరి మండలం బిల్లేకల్లుకు చెందిన మస్తాన్‌వలి మిరప సాగు కోసం నెల క్రితమే నారుపోశాడు. చినుకురాలితే ప్రధాన పొలంలో నాటాలని ఎదురుచూస్తున్నాడు. ఎంతకూ చినుకు లేకపోవడం, నారు ముదిరిపోతుండడంతో సోమవారం ట్యాంకర్, డ్రమ్ములను బాడుగకు తెచ్చుకుని కూలీలతో నీరు పోయించి మొక్కలు నాటాడు. ఇందుకోసమే రూ. 15 వేల వరకు పెట్టుబడి పెట్టాడు. రెండు, మూడు రోజులకైనా చినుకు రాలితే సరి.. లేదంటే ఇప్పుడు ఖర్చుచేసిన సొమ్ము కూడా వృథానే అంటూ నిట్టూరుస్తున్నాడు. అలాగే దేవనకొండకు చెందిన జగదీష్ ఎకరాలో చౌళకాయ, రెండెకరాల్లో పత్తి సాగు చేశాడు. ట్యాంకర్‌తో నీరు పెట్టి పైరును బతికించుకోవాలనుకున్నాడు. అయితే మూడెకరాల్లోని పైరును తడిపేందుకు స్థోమత లేకపోవడంతో చౌళకాయకు మాత్రం ట్యాంకర్‌తో నీరు పారిస్తున్నాడు. పత్తిని వరుణ దేవుని కరుణకు వదిలేశాడు.

పంట.. మంట!


వేరుశనగ పైరును దున్ని పొలంలోనే కాల్చుతున్న రైతులు

చక్రాళ్ల (పత్తికొండ రూరల్): వర్షం లేక కడుపు మండిన రైతు.. కంటికి రెప్పలా కాపాడుకున్న పైరు దున్ని నిప్పుపెట్టాడు. పత్తికొండ మండలం చక్రాళ్ల గ్రామానికి చెందిన ధనుంజయ మూడెకరాల్లో వేరుశనగ, కంది, సద్ద సాగుచేశాడు. 50 రోజులైనా చినుకు జాడ లేకపోవడం, ఇకపై వర్షం వచ్చినా ఫలితం లేదని భావించి పంటను దున్నేశాడు. మొలక దశ కావడంతో పశువుల మేతకు కూడా పనికిరాని పైరుకు పొలంలోనే నిప్పు పెట్టాడు.

పెరిగిన ఉల్లి ధర

- క్వింటాల్‌కు రూ.2,200
- ఉత్తరాది వరదల ఎఫెక్ట్

కర్నూలు (వైఎస్ఆర్ సర్కిల్) : పశ్చిమ బెంగాల్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో వరదల ప్రభావం ఆంధ్రప్రదేశ్ మార్కెట్‌లో ఉల్లి ధరపై పడింది. కర్నూలు మార్కెట్ యార్డులో క్వింటా ధర గరిష్ఠంగా రూ.2,200 పలికింది. కొంతకాలంగా రూ.600 నుంచి 1,300 మించని ధర సోమవారం ఒకేసారి రూ.900 పెరిగింది. మార్కెట్‌కు 373 క్వింటాళ్ల ఉల్లిని రైతులు తీసుకురాగా నాణ్యతను బట్టి వ్యాపారులు కొనుగోలు చేశారు. కనిష్ట ధర రూ.800కాగా మోడల్ ధర రూ.1,540గా నమోదైంది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల హెక్టార్లలో ఉల్లి సాగైంది. మరో నెలన్నర రోజుల్లో దిగుబడి చేతికొచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇదే ధర కొనసాగితే కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుందని ఆశిస్తున్నారు.

శ్రీగిరికి పోటెత్తిన భక్తులు


భక్తులతో కిక్కిరిసిన దర్శన క్యూ

శ్రీశైలం : శ్రీశైలమహాక్షేత్రానికి శనివారం సాయంత్రం మొదలైన భక్తుల రద్దీ సోమవారం కూడా కొనసాగింది. 80 వేలకు పైగా భక్తులుస్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. ఆదివారం తరహాలోనే సోమవారం కూడా ఆలయ పూజా వేళలు యధావిధిగా ఉంచి, వేకువ జామున 4.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. 5.30గంటలకు అభిషేకాలు ప్రారంభమయ్యాయి. 7.30 గంటలకు, మధ్యాహ్నం 12.30 గంటలకు ఇలా విడతలవారీగా అభిషేకాలు నిర్వహించారు. ఉచిత, అతిశ్రీఘ్ర దర్శనభక్తులకు దూర దర్శనాన్ని ఏర్పాటు చేసి అభిషేక సేవాకర్తలను మాత్రం గర్భాలయంలోనికి అనుమతించారు.

వెండి రథంపై ఊరేగింపు..


రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఇదే రోజు సాయంత్రం ఆలయ ప్రాంగణంలోస్వామి అమ్మవార్లు వెండి రథంపై కొలువుదీరి ఆలయ పదక్షిణ చేశారు. దీపార్చన మండపంలో సహస్ర దీపాలతో శోభాయామానంగా కనిపిస్తున్న స్వామి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.

ఆయన రిటైర్డ్ టీచరు. వయస్సు 86 ఏళ్లు. కృష్ణా.. రామా అంటూ ఇంట్లో కాలక్షేపానికి పరిమితం కాలేదు. మనిషిన్నాక కాసింత క్రీడాపోషణ ఉండాలనుకున్నాడేమో.. లేటు వయస్సులో క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారు. రోజురోజుకు వయస్సు పెరుగుతున్న కొద్ది ఆయనలో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభా మెరుగైంది. ఓ రోజు ఆదోని క్రీడా మైదానంలో పరుగు ప్రారంభించాడు. ఇక ఆగలేదు. ఎన్నో పతకాలు అందుకుంటూ చైనా వరకు చేరాడు. ఏదో సరదాగా మొదలుపెట్టిన శిక్షణ అతడిని ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ వరకు తీసుకెళ్లింది. పరుగు పందెం అంటే మరో బోల్ట్‌గా మారుతాడు. లాంగ్ జంప్‌లో తిరుగులేదు. ట్రిపుల్ జంప్ అన్నా వృద్ధుడనే విషయం గుర్తుకు రాదు. ఇలా మూడు క్రీడా అంశాల్లో సత్తా చాటుతూ ఎన్నో పతకాలను కైవసం చేసుకుంటున్నాడు. పదేళ్లలో 40కి పైగా పతకాలు సాధించిన వెటరన్ క్రీడాకారుడు గేడకల్లు గోవిందరెడ్డి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

- ఆదోని

- 86 ఏళ్ల వయసులోనూ ఉరకలేస్తున్న ఉత్సాహం
- వెటరన్స్ క్రీడల్లో రాణిస్తున్న గోవిందరెడ్డి
- ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఎంపిక
- దేశం నుంచి ఎంపికైన 15 మందిలో ఈయనొకరు





చైనా వరకు పరిగెత్తాడు!

ఆదోని పట్టణంలోని ఎస్కేడి కాలనీలో నివాసం ఉన్న గడేకల్లు గోవిందరెడ్డి నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయుడు చిక్కుల లెక్కలను కూడా ఆయన ఇట్టే అర్థం అయ్యేటట్లు పిల్లకు చెబుతారనే మంచి పేరు ఉంది. ఆయన సేవలను గుర్తించిన విద్యా శాఖ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేసి గౌరవించింది. 1989లో ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఓ వైపు ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న కోళ్ల ఫారం నిర్వహణ బాధ్యతలు కూడా చూసేవారు. రిటైర్ట్ అయిన తరువాత దాదాపు 20 ఏళ్ల పాటు ఆయన కోళ్ల ఫారం నిర్వహణకే పరిమితమయ్యారు. తన మిత్రులు, రిటైర్ట్ ఉద్యోగులైన విరుపాక్షరెడ్డి, పాండురంగారెడ్డితో కలిసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మైదానంలో వాకింగ్ చేసే వారు. తన మిత్రులు వివిధ స్థాయిలో జరిగే వెటరన్స్ క్రీడా పోటీల్లో పాల్గొని పలు పతకాలు చేజిక్కించుకున్నారు. ఎంతో మంది మంది ప్రశంసలు అందుకున్నారు. వారి స్ఫూర్తితో తనకు ఆసక్తి ఉన్న లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, రన్నింగ్ అంశాల్లో ప్రాక్టీసు ప్రారంభించారు. 2006లో గుంటూరులో జరిగిన క్రీడా పోటీలో వెండి పతకం సాధించడంతో ఆయనలో ఆత్మ విశ్వాసం మరింత పెరిగింది. అప్పటి నుంచి ఆయన ఏ పోటీలోను వెన్ను చూపలేదు. ఇప్పటి వరకు 25 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 5 రజిత పతకాలు ఆయన ఖాతాలో చేరాయి.



ఫిజికల్ డైరెక్టర్ ఖాసీంతో..

ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ మీట్‌కు ఎంపిక

వచ్చే నెల (సెప్టెంబర్) 24వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు ఏషియన్ మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ చైనాలోని రుగావో నగరంలో ఏషియన్ మాస్టర్ అథ్లెట్స్ మీట్ నిర్వహిస్తోంది. ఈ మీట్‌కు 86–90 ఏళ్ల గ్రూపు నుంచి భారతదేశం నుంచి 15 మంది ఎంపిక కాగా ఇందులో గోవిందరెడ్డి ఒకరు. తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి వెటరన్స్ అథ్లెట్స్ పోటీల్లో గోవిందరెడ్డి లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, రన్నింగ్ రేస్‌లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచారు. ప్రతిభను పరిగణలోకి తీసుకున్న జాతీయ మాస్టర్స్ అథ్లెట్స్ ఆసోసియేషన్ గోవిందరెడ్డిని ఏసియన్ అథ్లెట్స్ పోటీలకు ఎంపిక చేశారు.

బయోడేటా


పేరు:	గడేకల్లు గోవిందరెడ్డి
తల్లిదండ్రులు:	శాంతమ్మ, నారాయణరెడ్డి
భార్య:	రుద్రమ్మ
సంతానం:	ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు
వయస్సు:	86 సంవత్సరాలు
వృత్తి:	రిటైర్ట్ టీచరు, కోళ్ల ఫారం నిర్వహణ
క్రీడా నైపుణ్యం:	రన్నింగ్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్
సాధించిన విజయాలు:	బెస్ట్ టీచర్ అవార్డు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో 25 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 5 రజత పతకాలు
లక్ష్యం:	ప్రపంచ మాస్టర్స్ అథ్లెట్స్‌లో విజయం

ఫిట్‌నెస్ ప్రాక్టీసు కొనసాగింపు



ఏసియన్ అథ్లెట్స్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రపంచ మాస్టర్స్ అథ్లెట్స్ మీట్‌కు అర్హత సాధించాలనే లక్ష్యంతో గోవిందరెడ్డి తన ఫిట్‌నెస్ ప్రాక్టీసును కొనసాగిస్తున్నారు. స్థానిక చిన్మయ విద్యాలయం మైదానంలో రన్నింగ్ రేసు, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌తో పాటు దేహదారుఢ్యం కోసం జిమ్‌కు కూడా వెళ్లి ప్రాక్టీసు చేస్తున్నారు. ఆదోని మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ ఆర్గనైజర్, చిన్మయ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఖాసీం నేతృత్వంలో ఆయన శిక్షణ కొనసాగిస్తున్నారు.

ఏషియన్ స్థాయిలో విజయం సాధిస్తా



ఏషియన్ స్థాయి క్రీడా పోటీలోను దేశం తరుపున విజయ పతాకం ఎగురు వేస్తాను. ఈ పోటీలకు ఆసియా ఖండంలోని అన్ని దేశాల వెటరన్ క్రీడాకారులు పాల్గొంటారు. నాకు అసక్తి ఉన్న మూడు పోటీలలోను విజయ సాధిస్తానన్న విశ్వాసం ఉంది. నా కోచ్ ఖాసీం కూడా పూర్తి సహకారం అందిస్తున్నారు. క్రీడల్లో పాల్గొంటుండటంతో ఇంత వరకు నేను ఆసుపత్రి ముఖం చూడలేదు.

– గోవిందరెడ్డి

వెటరన్స్‌ను ప్రోత్సహించాలి



గోవిందరెడ్డి ఏషియన్ స్థాయి పోటీలకు హాజరు కావాలంటే దాదాపు రూ.లక్ష వరకు ఖర్చు వస్తోంది. స్థానిక మాస్టర్స్ అథ్లెట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు రాచోటి సుధాకర్, సభ్యులు మిర్యాల బద్రినాథ్‌తో పాటు మరి కొందరు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇటీవల టీజీ వెంకటేష్ గోవిందరెడ్డిని సన్మానించి ఖర్చులకు రూ.20వేలు విరాళంగా ఇచ్చారు.

– ఖాసీం, ఆదోని మాస్టర్స్ అథ్లెట్స్ ఆసోసియేషన్ ఆర్గనైజర్

భక్తజన సంద్రమైన ఉరుకుంద



ఎటు చూసినా భక్తులే..



నైవేద్యాలు తయారీలో..,



ఎల్లెల్సీలో పుణ్యస్నానాలు

శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండో సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఇసుకేస్తే రాలనంత సంఖ్యలో తరలివచ్చిన భక్తులు తమ ఇలవేల్పును దర్శించుకుని, నైవేద్యం సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. రెండు లక్షల మంది దాకా రావడంతో ఆలయాన్ని ఆదివారం రాత్రి నుంచి మూయకుండా నిరంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో అరగంట దర్శన విరామం ఇచ్చారు. ఉరుకుందకు వచ్చే నాలుగు మార్గాలూ భక్తులతో కిలోమీటర్ వరకు నిండిపోయాయి. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు చెన్నబసప్ప, ఈఓ మల్లికార్జున ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. – కౌతాళం

రిజిస్ట్రేషన్ భారమాయే!

- జిల్లాలో భూములు, స్థలాల విలువ పెంపు
- 10 నుంచి 25 శాతం పెంచిన ప్రభుత్వం
- నేటి నుంచి అమలు
- చివరి రోజు కళకళలాడిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు



కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ



పత్తికొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం బయట నిరీక్షిస్తున్న ప్రజలు

కర్నూలు (టౌన్): కర్నూలు నగరపాలక సంస్థలో రెండు అంతస్తుల భవనాన్ని కొనుగోలు చేయాలంటే చదరపు అడుగుకు రూ. 890 ప్రస్తుతం చెల్లిస్తున్నారు. అయితే ఆగస్టు 1వ తేదీ (మంగళవారం) నుంచి రూ. 980 ప్రకారం చెల్లించాల్సిందే. ప్రభుత్వం భూములు, స్థలాల విలువలను భారీగా పెంచడమే ఇందుకు కారణం. పట్టణాలు, పంచాయతీల్లో 10 నుంచి 25 శాతం విలువలను పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన మార్కెట్ ధరలు ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. భూములు, స్థలాలు, భవనాల మార్కెట్ విలువలు పెరగడంతో రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెరగనున్నాయి. నగర పాలక సంస్థ, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లో వేర్వేరుగా చదరపు అడుగులలో మార్కెట్ విలువలు చెల్లించాల్సి ఉంటుంది. భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే 5 శాతం స్టాంప్ డ్యూటీ, 1.50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు, 1 శాతం బదిలీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో కొనుగోలుదారులపై పెను భారం పడనుంది. పెంచిన ధరలు ఖరారు కావడంతో అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ ఇప్పటికే కంప్యూటీకరణ చేపడుతున్నట్లు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులు సోమవారం తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఏడాదికోసారి రిజిసే్ట్రషన్ చార్జీలు పెంచుతూ పోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చివరి రోజు జోరుగా రిజిస్ట్రేషన్లు

ఆగస్టు 1వ తేదీ నుంచి భూములు, స్థలాలు, భవనాల మార్కెట్ విలువలు పెరగనుండటంతో మూడు రోజులుగా జిల్లా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయంలో రద్దీ నెలకొంది. అమ్మకం, కొనుగోలు దారులతో కల్లూరు, కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. చివరి రోజు సోమవారం కర్నూలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 120 చొప్పున రిజిస్ట్రేషన్లు జరిగినట్లుకర్నూలు సబ్ రిజిస్ట్రార్ -2 కేశవ ప్రకాష్ వెల్లడించారు. కల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 150 రిజిసే్ట్రషన్లు జరిగాయి. ఆత్మకూరు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో 47 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ మురళీధర్‌రావు తెలిపారు. చీకటిపడిన తరువాత కూడా డాక్యుమెంట్ రైటర్లు పని చేస్తూ కనిపించారు. పత్తికొండలో చివరి రోజు 65 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ కె.శివకుమార్ తెలిపారు. రాత్రి 9గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది.

గురుజాల.. నష్టాలే అధికం



పనిచేయని గురుజాల ఎత్తిపోతల పథకం

- ఆయకట్టు 800 ఎకరాలు
- గురుజాల, రాయచోటి గ్రామాల రైతులకు లబ్ధి
- ప్రస్తుతం పంపుహౌస్‌లో మోటార్లు పనిచేయడం లేదు.
- కొత్తగా మోటార్లు కొనుగోలు కోసం రూ. 40 లక్షలు మంజూరైనా కొనుగోలు జరగలేదు.
- సగానికిపైగా వర్షాధార పంటలు సాగు చేశారు.
- పలుచోట్ల పంట సాగు చేయకుండా బీడు భూములుగా వదిలేశారు.
- తుంగభద్రలో నీరు చేరితేనే రైతులపంట పండేది.

టి.సోమల గూడూరు.. అందదు నీరు

- ఆయకట్టు 600 ఎకరాలు
- టి.సోమలగూడూరు, రాయచోటి రైతులకు నీరు అందించాలి.
- మూడు మోటార్లు పనిచేస్తున్నా ప్రస్తుతం ఒక్క ఎకరాకు నీరివ్వని పరిస్థితి. పైపులైను ధ్వంసం కావడంతో పట్టించుకోవడంతో ఈ పరిస్థితి ఎదురైంది.
- ఉల్లి, వేరుశనగ, మొక్కజొన్న, పత్తిలో సగానికిపైగా ఎండుముఖం పట్టాయి.

తీరని పూల‘చింత’ :



ఆర్డీఎస్ వద్ద పరిస్థితి ఇలా..

గురురాఘవేంద్రప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పూలచింత ఎత్తిపోతల పథకం కింద 4,800 ఎకరాలు సాగుకావాల్సి ఉంది. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవటం, గ్రావీటి లింక్ కెనాల్‌లో, రిజర్వాయర్‌లో అక్రమంగా మోటర్లు బిగించి నీటిచౌర్యానికి పాల్పడుతుండటంతో ఏటా 800 ఎకరాలకు కూడా నీరు పారడంలేదు.ఈ ఏడు ఇప్పటి వరకు ఎత్తిపోతల మోటర్లు మోగిందే లేదు.

- ఎత్తిపోతల పథకాలు నిరుపయోగం
- మరమ్మతులకు నిధుల్లేవు
- నిర్వహణపై చేతులెత్తేసిన కమిటీలు
- రైతుల ఆశలపై నీళ్లు
- వెక్కిరిస్తున్న బీళ్లు



ఎత్తిపోతలు.. ఎండమావులే!

బీడు, మెట్ట భూముల సస్యశ్యామలం కోసం ఎంతో వ్యయంతో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు నీటిని ఎత్తిపోయలేక పోతున్నాయి. మోరాయిస్తున్న మోటార్లు, పైపు లైన్ లీకేజీలు, విద్యుత్ కోతలు, కొరవడిన అధికారుల పర్యవేక్షణతో ఎత్తిపోతల లక్ష్యం నీరుగారుతోంది. దీనికి తోడు ఆగస్టు నెల ప్రారంభవుతున్నా తుంగభద్రనదిలో నీటి ప్రవాహం లేకపోవడం రైతులకు శాపంగా మారింది. ఎత్తిపోతల కింద ఏడాదికి మూడు పంటలు పండాల్సి ఉండగా ఒక్క పంట కూడా గగనమైంది. సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెబుతున్నా ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను గాలికొదిలేసింది. పచ్చని పంటలతో కళకళలాడిల్సిన భూములు బీళ్లుగా దర్శనమిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలోని ఎత్తిపోతల పథకాలపై ‘సాక్షి’ ప్రత్యేక కథనం.

- ఎమ్మిగనూరు

పేట.. అంతా కటకట

- ఆయకట్టు 225 ఎకరాలు
- కనకవీడు, కె.పేట గ్రామాల రైతులకు నీరివ్వాల్సి ఉండగా, ఏటా 150 ఎకరాలకు మించి పంట సాగు చేయడం లేదు
- రెండు మోటార్లు పనిచేస్తున్నాయి, ఒక మోటారు పనిచేయడం లేదు
- ఉల్లి, శనగ, వాము, పత్తి, వేరుశనగ సాగుస్తున్నా వర్షాధారమే ప్రధానమైనది
- కమిటీ ఏర్పాటు చేయకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం రెండేళ్లుగా నిరుపయోగంగా మారింది.

కనకవీడు.. కన్నీళ్లే తోడు



కనకవీడు రిజర్వాయర్ ద్వారా 4300 ఎకరాలకు సాగునీరందించాలనీ లక్ష్యం. అయితే నిర్దేశించిన ఆయకట్టులో ఇంతవరకు ఎకరా ఆయకట్టు కూడా తడవలేదంటే అధికార పార్టీనేతలు, అధికార యంత్రాంగం చిత్తశుద్ధికి నిదర్శణం. అక్రమంగా చెరువు నుంచి పంటపొలాలకు భూగర్భపైపులైన్లు వేసుకొంటున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు.

పంట ఎండిపోయింది



పథకానికి మోటార్లు పని చేయడంలేదు. దీనికి మూడు మోటార్లు అమర్చారు. అలాగే లీకై నా పైపును తొలగించి కొత్త పైపును అమర్చినా లీకులు ఉన్నాయి. పథకం పరిధిలో నాకు 20 ఎకరాలు ఉంది. స్కీం పనిచేయకపోవడంతో నది నుంచి సొంతంగా వేసుకున్న పైపులైను కింద 4 ఎకరాల్లో పత్తి సాగు చేశా. మిగిలిన భూమి బీడుగానే పెట్టేశాను.ఈ ఏడు నదిలో నీరు లేక అదీ ఎండిపోయింది.

– జాన్, గురుజాల

మాచాపురం..ట్రయల్ రన్‌తోనే సరి



4083 ఎకరాలకు సాగునీరందించే మాచాపురం ఎత్తిపోతల పథకం ఆది నుంచే సమస్యల వలయంలో చిక్కుకుంది. ప్రారంభంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఆ తర్వాత అధికారుల అలసత్వంతో ట్రయల్ రన్‌తోనే కాలం గడిపారు. గత ఏడాది ఖరీఫ్‌లోనే సాగునీరు అందిస్తామని అధికార పార్టీ నేతలు, అధికార యంత్రాంగం చేసిన ప్రసంగాలు ఉత్తర కుమార ప్రగల్బాలుగా మిగిలాయి. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ట్రెల్‌రన్ చేయగా ఇబ్రహీంపురం..పేట గ్రామాల పొలాల్లో పైపులైన్లు పగిలిపోయి నేతలు పరిహాసమయ్యారు. చివరకు అధికార పార్టీ నాయకులకు చేపల చెరువుగా మారింది.

నాగలదిన్నె .. నీరేదన్నా..



1200 ఎకరాలకు సాగునీరందించే నాగలదిన్నె ఎత్తిపోతల పథకాన్ని ఏడాది క్రితం రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ ప్రారంభించారు. నిర్మాణానికీ రూ.12 కోట్లు ఖర్చు చేశారు. కనకవీడు, నాగలదిన్నె, చిన్నకొత్తిలి, నందవరం రైతులకు ఉపయోగపడుతుందనుకున్న ఈ పథకం ద్వారా ఒక్క ఎకరాకు నీరందలేదు.రైతుల పొలాలకు నీరుపారించే అంతర్గత కాలువలు అసంపూర్తిగా మిగిలాయి. పైపులైన్లలు లీకేజీ మయమయ్యాయి.